27-07-2025
ఆదివారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 03 | సంచిక : 64 | పేజీలు : 8 | వెల : 5
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

# తెలంగాణకు భారీగా పెట్టుబడులు



"తెలంగాణ భౌగోళికంగా చిన్నదైనా, లక్ష్యాలు మాత్రం గొప్పవే. తక్కువ కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా అభివృద్ధి సాధించింది. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ ఇప్పుడు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందని తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, 2024, 25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర వృద్ధి 8.2%గా నమోదైంది. ఇది దేశ సగటు వృద్ధి రేటు 7.6% కంటే ఎక్కువ. రాష్ట్రం జాతీయలో 5%కంటే ఎక్కువ వాటా అందిస్తోంది. ఈ గణాంకాలు తెలంగాణ వేగవంతమైన అభివృద్ధి దిశగా వెళ్తోందని స్పష్టంగా చూపిస్తున్నాయి.

**జయభేరి, హైదరాబాద్, జూలై 26:**

తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ముఖ్య లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఈ కలను నిజం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టి, పట్టుదలతో సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. హైదరాబాద్ హిటెక్స్ సెంటర్‌లో ప్రారంభమైన ఇన్వెస్టోపియా గ్లోబల్ సమిట్‌లో రాష్ట్ర ఐటీ ఇండస్ట్రీస్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి దిశగా జరుగుతున్న పరిణామాలను వివరించారు. యూఏఈ పారిశ్రామికవేత్తలు తెలంగాణతో భాగస్వామ్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "తెలంగాణ భౌగోళికంగా చిన్నదైనా, లక్ష్యాలు మాత్రం గొప్పవే. తక్కువ కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా అభివృద్ధి సాధించింది. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ ఇప్పుడు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందని తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, 2024, 25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర వృద్ధి 8.2%గా నమోదైంది. ఇది దేశ సగటు వృద్ధి రేటు 7.6% కంటే ఎక్కువ. రాష్ట్రం జాతీయలో 5% కంటే ఎక్కువ వాటా అందిస్తోంది. ఈ గణాంకాలు తెలంగాణ వేగవంతమైన అభివృద్ధి దిశగా వెళ్తోందని స్పష్టంగా చూపిస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశ్రమల విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. డ్రై పోర్టులు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, ఇండస్ట్రియల్ కారిడార్లు, జోన్లు, నెట్ జీరో పార్కులు, గ్రీన్ లాజిస్టిక్స్ హబ్‌లు, ప్రాంతీయ రింగ్ రోడ్, మెట్రో రైలు ఫేజ్ 2

...మిగతాది 2 లో

# రాజకీయాలను జీవన గమ్యంగా.. మలచుకున్న మహానేత




ప్రజాస్వామ్య విలువలను ప్రాణ సమానంగా.. సిద్ధాంత రాజకీయాలను జీవన గమ్యంగా.. మలచుకున్న మహానేత జైపాల్ రెడ్డి. ఆయన జ్ఞాపకంగా 'జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డ్' ప్రదానం చేయడం.. రేపటి తరానికి నిన్నటి విలువలను అందించే మంచి ప్రయత్నం. 'జైపాల్ రెడ్డి డెమోక్రసీ' తొలి అవార్డును అందుకున్న సందర్భంగా ప్రముఖ ఆర్థిక నిపుణులు, విశ్లేషకులు మోహన్ గురుస్వామి, ఇతరులకు నా ప్రత్యేక అభినందనలు. ఈ కార్యక్రమ నిర్వాహకులు ICFAI, క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీకి అభినందనలు.

**జయభేరి, హైదరాబాద్, జూలై 26:**

దేశ రాజకీయాల్లో ధన ప్రభావం పెరిగి ప్రజాస్వామిక స్ఫూర్తికి ప్రమాదకర పరిస్థితులు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ధన ప్రభావం తగ్గి విలువలతో కూడిన సిద్ధాంతపరమైన రాజకీయాలు ఉండాలని చెప్పారు. ఈనాడు సిద్ధాంతపరమైన రాజకీయాలు కాకుండా ఎవరెంత వేగంగా డెలివరీ చేస్తారన్న 'స్విగ్గీ పాలిటిక్స్' తెరమీదకొచ్చాయని, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిణామమని అన్నారు. హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ, ICFAI సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ ఎస్. జైపాల్ రెడ్డి పేరిట నెలకొల్పిన స్మారక అవార్డును ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రముఖ రచయిత మోహన్ గురుస్వామికి అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "జైపాల్ రెడ్డి విద్యార్థి నాయకుడిగా, శాసనసభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా... వివిధ హోదాల్లో ప్రాతినిధ్యం వహించి సుదీర్ఘంగా సిద్ధాంతపరమైన రాజకీయాలు చేశారు. 1984 లో పార్లమెంట్‌లో అడుగుపెట్టినప్పటి నుంచి 35 ఏళ్లు వెనుదిరిగి చూడకుండా దేశ రాజకీయాల్లో రాణించారు. 1969 లో రాజకీయాల్లో అడుగుపెట్టి 50 సంవత్సరాలు 2019 చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. పెట్రోలియం శాఖ మంత్రిగా ఉన్నప్పుడు తీసుకున్న కీలక నిర్ణయాలతో పాటు

...మిగతాది 2 లో



## రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదు

■ మాజీ మంత్రి హరీష్ రావు

**జయభేరి, హైదరాబాద్, జూలై 26 :**

సిఎం రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా మాజీ సిఎం కెసిఆర్ గుర్తుకు వస్తున్నారని మాజీ బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. గోదావరి బనకచర్లకు కలిగే నష్టంపై బిఆర్ఎస్వీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ సందర్భంగా హరీష్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదని, రేవంత్ ఎక్కడ మాట్లాడినా కెసిఆర్ పేరును ప్రస్తావిస్తున్నారని విమర్శించారు.ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని, రేవంత్ రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు.. నిధులు ఢిల్లీకి పంపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపి, చంద్రబాబు నాయుడు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని హరీష్‌రావు ధ్వజమెత్తారు.



# మోడీ టూర్ ఖర్చు రూ.326 కోట్లు

ప్రధాని నరేంద్రమోదీ.. విదేశీ పర్యటనకు చేస్తున్న ఖర్చు మాత్రం మామూలుగా లేదు. కేవలం 5 ఏళ్లలో రూ.326 కోట్లు ఖర్చు అయ్యాయి. ఇది ఎవరో చెప్పిన లెక్క కాదు.. స్వయంగా కేంద్రమే పార్లమెంటుకు సమర్పించింది.మోదీ సాధారణంగా విదేశీ పర్యటనలకు వెళ్లరు. ఆ దేశాల నుంచి ఆహ్వానం వస్తేనే వెళ్లారు. అయితే పహల్గాం ఉగ్రదాడి తర్వాత పలు దేశాలకు వెళ్తున్నారు. పలు దేశాలతో సత్సంబంధాలు, వ్యాపార, వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. సైనిక, సాంకేతిక సహకారం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

**జయభేరి, న్యూఢిల్లీ, జూలై 26:**

ప్రధాని నరేంద్రమోదీ.. తనకు వచ్చిన బహుమతులను, జ్ఞాపికలను ఆన్‌లైన్‌లో వేలం వేసి వచ్చిన డబ్బులను స్వచ్ఛంద సంస్థలకు ఇస్తుంటారు. ఇందులో స్వదేశంలోని జ్ఞాపికలతోపాటు విదేశాలకు చెందిన జ్ఞాపికలు కూడా ఉంటాయి. ఇక మోదీకి ఆస్తులు కూడా పెద్దగా లేవు. కానీ, మోదీ విదేశీ పర్యటనకు చేస్తున్న ఖర్చు మాత్రం మామూలుగా లేదు. కేవలం 5 ఏళ్లలో రూ.326 కోట్లు ఖర్చు అయ్యాయి. ఇది ఎవరో చెప్పిన లెక్క కాదు.. స్వయంగా కేంద్రమే పార్లమెంటుకు సమర్పించింది.మోదీ సాధారణంగా విదేశీ పర్యటనలకు వెళ్లరు. ఆ దేశాల నుంచి ఆహ్వానం వస్తేనే వెళ్లారు. అయితే పహల్గాం ఉగ్రదాడి తర్వాత పలు దేశాలకు వెళ్తున్నారు. పలు దేశాలతో సత్సంబంధాలు, వ్యాపార, వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. సైనిక, సాంకేతిక సహకారం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో మోదీ విదేశీ పర్యటన దేశ ఆర్థిక వ్యవస్థ, దౌత్య సంబంధాలు, అంతర్జాతీయ ఖ్యాతిని బలోపేతం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం

...మిగతాది 2 లో


## గోవా గవర్నర్ గా అశోకగజపతిరాజు



**జయభేరి, పానాజీ, జూలై 26 :**

గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు ఈ రోజు ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రి వర్గ సభ్యుల సమక్షంలో బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.

...మిగతాది 2 లో



## కాపాడాలంటూ మహిళ ఆర్తనాదాలు

**జయభేరి, హైదరాబాద్, జూలై 26:**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూటీపై వెళుతున్న తండ్రీకూతుళ్లను ఓ ట్యాంకర్ ఢీకొట్టింది. ప్రమాదంలో తండ్రి స్పాట్‌లో చనిపోగా.. కూతురు మాత్రం ట్యాంకర్ టైర్ కిందపడి నలిగి పోయింది. తీవ్రగాయాలైన యువతి తనను కాపాడాలని స్థానికులను వేడుకుంది. కానీ ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. స్థానికులు కాపాడే లోపే ఆమె విలవిలలాడుతూ ప్రాణాలు కోల్పోయింది. ఈ సంఘటన స్థానికులను కంటతడి పెట్టిండమే కాకుండా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. పోలీసులు తెలిపిన

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## మోడీ టూర్ ఖర్చు రూ.326 కోట్లు

పార్లమెంటుకు సమర్పించిన నివేదిక ప్రకారం, 2021 నుంచి 2024 వరకు ఈ పర్యటనల కోసం రూ.295 కోట్లు ఖర్చయ్యాయని పేర్కొంది. 2025లో యూఎస్‌ఏ, ఫ్రాన్స్ సహా ఐదు దేశాల పర్యటనలకు రూ.67 కోట్లు అదనంగా ఖర్చు కాగా, మొత్తం ఖర్చు రూ.362 కోట్లకు చేరింది.కేంద్రం ఈ ఖర్చులను వెల్లడిస్తూ, కొన్ని పర్యటనల గురించి సమాచారం దాచడం గమనార్హం. మారిషస్, కెనడా, బ్రెజిల్ వంటి తొమ్మిది దేశాల పర్యటనల ఖర్చు వివరాలు బహిర్గతం కాలేదు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఓ బ్రియాన్ లేవనెత్తిన ప్రశ్నకు కేంద్రం లిఖితపూర్వక సమాధానం ఇచ్చినప్పటికీ, ఈ అస్పష్టత పలు అనుమానాలకు దారితీస్తోంది. ఈ ఖర్చులలో విమాన ఖర్చు, భద్రతా ఏర్పాట్లు, స్థానిక రవాణా, ఇతర లాజిస్టిక్స్ ఏ రీతిలో ఉన్నాయనే దానిపై స్పష్టత లేకపోవడం గమనార్హం.ఐదేళ్లలో మోదీ విదేశీ పర్యటనకు రూ.362 కోట్లు ఖర్చు అయిన నేపథ్యంలో అందుకు తగిన ఫలితం బారత్‌కు దక్కిందా అన్నది కూడా ఇప్పుడు చర్చనీయాంశమైంది. మోదీ పర్యటనలు భారతదేశానికి అంతర్జాతీయంగా గుర్తింపు, వాణిజ్య ఒప్పందాలు, దౌత్య సంబంధాలలో బలాన్ని తెచ్చాయని బీజేపీ, ఎన్డీఏ నేతలు సమర్థించుకుంటున్నారు. అమెరికా, ఫ్రాన్స్ వంటి దేశాలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలు భారతదేశ రక్షణ, సాంకేతిక, ఆర్థిక రంగాలలో ప్రయోజనాలను అందించాయి. అయితే, ఇంత భారీ ఖర్చు.. దేశంలోని ఆర్థిక సవాళ్లను పరిగణనలోకి తీసుకుంటే, ప్రతి రూపాయి ఖర్చుకు లెక్కలు ఉండాలని విపక్ష నేతలు సూచిస్తున్నారు.

## తెలంగాణకు భారీగా పెట్టుబడులు

ప్రాజెక్టులు పరిశ్రమలకు మరింత ఊపు ఇస్తున్నాయని శ్రీధర్ బాబు వివరించారు. ఈ ప్రాజెక్టులు అమలు అయితే తెలంగాణ పెట్టుబడిదారులకు ప్రధాన కేంద్రంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణను భవిష్యత్తులో గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చడానికి 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్ కీలకం కానుంది. ఫిన్‌టెక్, క్లైమేట్ టెక్, స్మార్ట్ మొబిలిటీ ఇన్నోవేషన్స్ కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి జరుగుతోంది. AI ల్యాబ్స్, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, ఏరోస్పేస్ క్లస్టర్లు.. ఇవన్నీ రాష్ట్రాన్ని టెక్నాలజీ కేంద్రంగా నిలుపుతున్నాయి. గత 18 నెలల్లోనే తెలంగాణలో రూ. 3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం రాష్ట్ర పరిశ్రమల శక్తిని సూచిస్తోంది. 2024, 25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు పెరిగాయి. ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సర్వీసులు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలు ఈ వృద్ధిలో కీలకపాత్ర పోషించాయి. లూలూ గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి ప్రముఖ యూఏఈ కంపెనీలు ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం రేవంత్ రెడ్డి విజన్‌ను మరింత బలపరుస్తోంది. ఈ ఇన్వెస్టోపియా సమ్మిట్ అనేది పాత స్నేహితుల పునర్మిళకలాంటిది. యూఏఈలా తెలంగాణ కూడా సమయాన్ని, నమ్మకాన్ని, మార్పును విలువైనవిగా భావిస్తుందని శ్రీధర్ బాబు అన్నారు. ఈ సమ్మిట్ లో యూఏఈ ఎకానమీ టూరిజం మంత్రి అబ్దుల్లా బిన్ తూక్ అల్ మార్రీ, తెలంగాణ ఇండస్ట్రీస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, శశాంక్, యూఏఈ మినిస్ట్రీ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ అండర్ సెక్రటరీ మొహమ్మద్ అల్ వాహైబి, యూఏఈ ఇంటర్నేషనల్ ఇన్వెస్టర్స్ కౌన్సిల్ సెక్రటరీ జనరల్ వాలీద్ హారెబ్ అల్ ఫలాహి, ఇన్వెస్టోపియా CEO జీన్ ఫారెస్ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో తెలంగాణ అభివృద్ధి కొత్త శిఖరాలను అధిరోహిస్తోంది. ప్రతి పౌరుడు గర్వపడే విధంగా రాష్ట్రం ఎదుగుతూ ఉండటం ఆనందకర విషయం. రాబోయే సంవత్సరాల్లో పెట్టుబడులు, ఎగుమతులు, సాంకేతికత, మౌలిక సదుపాయాల కలయికతో తెలంగాణను ఒక బ్రాండ్‌గా మార్చాలనే లక్ష్యం ప్రభుత్వానికి ఉందని మంత్రి స్పష్టంగా చెబుతున్నారు.

## మలచుకున్న మహానేత

సమాచార శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రసార భారత చట్టాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ప్రతిపక్ష గళాన్ని వినిపించే విధంగా ఒక బలమైన చట్టాన్ని తీసుకొచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు, పత్రికలకు కీలకమైన పాత్ర పోషించే అవకాశం కల్పించారు. తెలంగాణ నుంచి దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి బలమైన ముద్ర వేశారు. జైపాల్ రెడ్డికి రాజకీయ ప్రత్యర్థులే గానీ శత్రువులు ఎవరూ లేరు. సిద్ధాంతపరమైన రాజకీయాలే తప్ప వారు ఏనాడూ పదవులను ఆశించలేదు. ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డును అందుకుని ఈ ప్రాంతానికే గౌరవం తీసుకొచ్చారు. తెలంగాణ నుంచి గొప్పగా రాణించిన స్వర్గీయ పీవీ నరసింహారావు, తర్వాత జైపాల్ రెడ్డి చట్ట సభల్లో ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జైపాల్ రెడ్డి పాత్ర విస్మరించలేనిది. వారు లేకపోతే తెలంగాణ వచ్చి ఉండేది కాదు. వారి సమయస్ఫూర్తి, అనుభవం, ఉభయ సభల్లో బిల్లును ఆమోదింప జేయడంలో అత్యంత కీలక పాత్ర పోషించారు. రాజ్యసభలో సవరణలు ప్రతిపాదించినప్పుడు గాని, కేంద్ర కేబినేట్ లో గాని జైపాల్ రెడ్డి చూపించిన చొరవ మరువలేనిది. సిద్ధాంతపరమైన రాజకీయాలను నమ్మేవారు, పాటించేవారు, సిద్ధాంతాల కోసమే పనిచేసే వాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారు. ఇది దేశానికి, ప్రజాస్వామిక స్ఫూర్తికి ప్రమాదకరం. దేశం వేగంగా ప్రమాదం వైపు పయనిస్తుంది. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్తుకు ప్రమాదకరం. యూనివర్సిటీల్లో సిద్ధాంతపరమైన విద్యార్థి రాజకీయాలు రావలసిన అవసరం ఉంది. దేశ రాజకీయాల్లో ధన ప్రభావం తగ్గాలి. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన భిన్నాభిప్రాయాలు ఉండే రాజకీయాలు ప్రజాస్వామిక విలువలను కాపాడుతాయి. రాజనీతిజ్ఞుడు, మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు, జైపాల్ రెడ్డి స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలి. వారి స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకం చేసుకుంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తాం..." అని అన్నారు. జైపాల్ రెడ్డి పేరిట క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ నెలకొల్పిన అవార్డు గ్రహీతలను ముఖ్యమంత్రి అభినందించారు. అంతకు ముందు సదస్సులో 'భారత్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ముందున్న సవాళ్లు' అన్న అంశంపై రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సస్మిత పాత్ర ప్రసంగించారు. కార్యక్రమంలో Capital foundation ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ప్రొ. పురుశోత్తం రెడ్డి, కార్యదర్శి డా. వినోద్ సేథీ, ICFAI చైర్ పర్సన్ యశస్వీ శోభారాణి, వైస్ చాన్సెలర్, చైర్ పర్సన్ ప్రొ. ఎల్ఎస్ గణేష్, లా స్కూల్ డైరెక్టర్ డా. రవిశేఖర రాజు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్ గా అశోకగజపతిరాజు

ఈ కార్యక్రమానికి అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యులతో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు ఎంపీలు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు టీడీపీ నేతలు హాజరయ్యారు.

**హాజరైన లోకేష్**

సీనియర్ రాజకీయవేత్త, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు ఇవాళ గోవా గవర్నర్ గా పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా హాజరయ్యారు. దీనిపై లోకేశ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. నేడు గోవా గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతిరాజు గారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. అశోక్ గజపతిరాజు గారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపాను. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గోవా సీఎం ప్రమోద్ సావంత్ గారిని కూడా మర్యాదపూర్వకంగా కలిశాను" అంటూ లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

## కాపాడాలంటూ మహిళ ఆర్తనాదాలు

వివరాల ప్రకారం.. షాద్ నగర్‌లో నివాసం ఉంటున్న మచ్చేందర్ అనే వ్యక్తి తన కూమార్తెను కాలేజీ బస్సు ఎక్కించేందుకు స్కూటీపై తీసుకెళ్తున్నాడు. షాద్ నగర్ చౌరస్తా వద్దకు రాగానే అటుగా వేగంగా వచ్చిన ఓ ట్యాంకర్ తండ్రీకూతుళ్లు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రి మచ్చేందర్ స్పాట్‌లోనే చనిపోయాడు. కుమార్తె మాత్రం ట్యాంకర్ టైర్ల కిందపడి తీవ్రంగా గాయపడింది. కొన ఊపిరితో ఉన్న యువతి తనను కాపాడాలని స్థానికులను వేడుకుంది. తనను కాపాడాలంటూ యువతి చేసిన ఆర్తనాదాలు స్థానికులను కంటతడి పెట్టించాయి. అంతటి పరిస్థితుల్లో కూడా యువతి తన ఫోన్‌ను పక్కనే ఉన్న వారికి ఇచ్చి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వాలని కోరింది.ఇలా సదురు వ్యక్తి యువతి ఫోన్ తీసుకోగానే ఆమె ఫోన్‌కు తన స్నేహితురాలి నుంచి ఒక కాల్ వచ్చింది. ఆ కాల్ లిఫ్ట్ చేసిన వ్యక్తి ప్రమాదం గురించి ఆమె తెలియజేసి బాధిత కుటుంబానికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఆ వెంటనే అంబులెన్స్ ఫోన్ చేశాడు. కానీ తీవ్ర రక్తస్రావం కావడంతో అంబులెన్స్ వచ్చేలోపే యువతి ప్రాణాలు కోల్పోయింది. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. ట్యాంకర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తప్పుకున్నారా.. తప్పించారా...

**భారత ఉపరాష్ట్ర పదవి ఎవరిని వరిస్తుందని విషయం ప్రస్తుతం చర్చనీయాంశమైంది.ఆరోగ్య కారణాలతో జగదీష్ ధన్కర్ రాజీనామా చేయడం, ఆమోదించడంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యం అయ్యింది. అందుకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసింది.రెండు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందిభారత దేశంలో ప్రథమ పౌరుడు రాష్ట్రపతి.. అధికారాలు పరిమితంగా ఉన్నా.. హోదా ఉన్నతమైనది. తర్వాత ఉపరాష్ట్రపతికి కూడా అంతే విలువ ఉంటుంది. ఇంతటి ప్రాధాన్యం కలిగిన పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేశారు. ఈ నిర్ణయం ఆయన వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులపై ఆధారపడినప్పటికీ, దీని వెనుక రాజకీయ ఒత్తిడి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.**



ధన్‌ఖడ్ రాజీనామా భారత రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయ ఒత్తిడి ఆరోపణలు ఉన్నప్పటికీ, ఇవి ప్రస్తుతం ఊహాగానాల స్థాయిలోనే ఉన్నాయి. ఉపరాష్ట్రపతి పదవి రాజ్యాంగబద్ధమైనది, రాజకీయ పక్షపాతం నుంచి దూరంగా ఉండాల్సిన బాధ్యత కలిగినది. అయినప్పటికీ, రాజకీయ నాయకులు, విశ్లేషకులు ఈ రాజీనామా వెనుక రాజకీయ కోణాన్ని పరిశీలిస్తున్నారు. ధన్‌ఖడ్ రాజస్థాన్‌కు చెందిన ప్రముఖ నాయకుడు, రైతు నేపథ్యం నుండి వచ్చిన వ్యక్తి కావడం వల్ల, ఆయన రాజీనామా రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది.భారత రాజ్యాంగం ప్రకారం, ఉపరాష్ట్రపతి తన రాజీనామాను రాష్ట్రపతికి సమర్పించవచ్చు. ఈ ప్రక్రియ సాధారణంగా అధికారికంగా జరుగుతుంది, కానీ రాజీనామా కారణాలు రాజకీయంగా సున్నితమైనవిగా ఉంటే, అవి విస్తృత చర్చకు దారితీస్తాయి. ధన్‌ఖడ్ రాజీనామా వెనుక అనారోగ్యం ప్రధాన కారణంగా చెప్పబడినప్పటికీ, రాజకీయ ఒత్తిడి ఆరోపణలు ఈ నిర్ణయం యొక్క పారదర్శకతపై ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.భారత ఉపరాష్ట్రపతి పదవి నుంచి రాజీనామా చేసిన సందర్భాలు చాలా అరుదు. చరిత్రలో ఒకే ఒక్క ఉదాహరణ మాత్రమే గుర్తించదగినది:వీవీ.గిరి, రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేసేందుకు 1969లో ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. ఆయన ఆ తర్వాత రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఈ రాజీనామా రాజకీయ లక్ష్యాల కోసం జరిగినప్పటికీ, అనారోగ్య కారణాలతో రాజీనామా చేసిన సందర్భాలు గతంలో లేవు.జగదీప్ ధన్‌కర్ రాజీనామా ఒక అరుదైన సంఘటన, ఇది భారత రాజకీయ చరిత్రలో ముఖ్యమైన సంఘటనగా నిలిచిపోతుంది. గతంలో వి.వి. గిరి రాజీనామాతో పోలిస్తే, ఈ రాజీనామా భిన్నమైన సందర్భంలో జరిగినప్పటికీ, ఈ విషయంపై మరింత స్పష్టత కోసం అధికారిక ప్రకటనలు, విశ్వసనీయ ఆధారాలపై ఆధారపడటం అవసరం.ఎవరైనా మధ్యలో ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసి వెళ్లిపోతే ఆ స్థానంలో వేరే వాళ్లు వచ్చే అవకాశం ఉందా? ఇప్పుడు ఇదే ప్రశ్న అందరిలో తొలుస్తుంది. అయితే దీనికి సమాధానం ఏంటంటే.. ఉపరాష్ట్రపతి రాజీనామా చేసిన వెంటనే డిప్యూటీ చైర్మన్ ఆయన స్థానంలో పనిచేస్తారు. ఉపరాష్ట్రపతి ప్రధానమైన డ్యూటీ ఏంటంటే రాజ్యసభ్‌కు చైర్మన్‌గా ఉండటం. అలాగే ఇక్క డిప్యూటీ చైర్మన్‌లు కూడా ఉంటారు. కాబట్టి ఉపరాష్ట్రపతి స్థానంలో ప్రస్తుతానికి డిప్యూటీ చైర్మన్ బాధ్యతలు నిర్వహిస్తారు. ఇక ఆయనే రాజ్యసభ కార్యకలాపాలకు అధ్యక్షత వహిస్తారు. సమావేశాలు నిర్వహిస్తారు. అయితే డిప్యూటీ చైర్మన్ కూడా లేకపోతే రాజ్యసభ్యులు ఎవరైనా వైస్ చైర్మన్ల ప్యానెల్‌లో సీనియర్ సభ్యుడ్ని ఎన్నుకోవచ్చు. అతన్ని తాత్కాలిక చైర్మన్‌ని చేసి బాధ్యతలు అప్పటించవచ్చు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ప్రస్తుతం ఢిల్లీలో హైడ్రామా నడుస్తోంది. అయితే ఈ ఎన్నికల్లో తమ ప్రాబల్యం చాటుకునేందుకు, ఈ ఎన్నికలను అవకాశంగా చేసుకొని బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏను ఇరకాటంలో పెట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు మొదలయ్యాయి. ఉపరాష్ట్రపతి పదవికి అర్హులైన వారిని ఎంపిక చేయడం విషయంలో ఉభయ సభల్లో మెజార్టీ స్థానాలు ఉన్న ఎన్డీఏ ఒక అభ్యర్థిని పోటీలో నిలుపుతారు. ఈ విషయంలో మిగతా పార్టీలు అభ్యంతరాలు వ్యక్తం చేయడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. తెలంగాణ ప్రాంతానికి చెందిన బీజేపీ సీనియర్ నేత బండారు దత్తాత్రేయ పేరును ఉపరాష్ట్రపతి పదవికి ప్రతిపాదించే విషయంలో కాంగ్రెస్ హైకమాండ్ ను ఒప్పించే విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతకృత్యులయ్యారు. అయితే కాంగ్రెస్ చేస్తున్న ప్రతిపాదనను బీజేపీ పరిగణలోకి తీసుకోవడం, తీసుకోకపోవడం ఆ పార్టీ స్ట్రాటజీపై ఆధారపడి ఉంటది.ఎలక్ట రోల్ కాలేజీలో మెజార్టీ స్థానాలు ఉన్న బీజేపీ ప్రతిపాదించే నాయకుడే ఉపరాష్ట్రపతి పీఠం అధిష్టించేందుకు అవకాశాలు ఉన్నాయి.ఎన్డీఏ కు స్పష్టమైన మెజార్టీ ఉండడంతో బీజేపీ ఈ విషయంలో ఎవరిని రంగంలోకి దింపుతారనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది. బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆ ప్రాంతానికి చెందిన ఉపరాష్ట్రపతి పదవికి అభ్యర్థిగా బీజేపీ ఎంపిక చేయవచ్చని కూడా భావిస్తున్నారు. మిత్ర పక్షానికి చెందిన జనతాదళ్ కు చెందిన వారిని ఎన్నుకోవచ్చని, మహిళలకు ప్రాతినిధ్యం కల్పించామని చెప్పుకునేందుకు నిర్మల సీతా రామన్, పురంధరేశ్వరి పేర్లు ప్రతిపాదనకు రావచ్చని భావిస్తున్నారు. బీజేపీ చివరికి ఎవరిని ప్రతిపాదిస్తారో వేచిచూడాల్సిందే..

> **ఉపరాష్ట్రపతి పదవికి అర్హులైన వారిని ఎంపిక చేయడం విషయంలో ఉభయ సభల్లో మెజార్టీ స్థానాలు ఉన్న ఎన్డీఏ ఒక అభ్యర్థిని పోటీలో నిలుపుతారు. ఈ విషయంలో మిగతా పార్టీలు అభ్యంతరాలు వ్యక్తం చేయడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. తెలంగాణ ప్రాంతానికి చెందిన బీజేపీ సీనియర్ నేత బండారు దత్తాత్రేయ పేరును ఉపరాష్ట్రపతి పదవికి ప్రతిపాదించే విషయంలో కాంగ్రెస్ హైకమాండ్ ను ఒప్పించే విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతకృత్యులయ్యారు.**

## నేను.. పొన్నం కలిసి పనిచేస్తాం




■ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**జయభేరి, హుస్నాబాద్ :**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తాను రాజకీయాలు చేయబోనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పని చేస్తూ హుస్నాబాద్ సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి క్రుషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఇద్దరం కలిసి హుస్నాబాద్ నియోజకవర్గంలో త్వరలోనే నవోదయ స్కూల్ ను ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు ప్రారంభయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు క్రుషి చేస్తున్నామన్నారు. మంత్రి పొన్నం ప్లాస్టిక్ ను నిర్మూలించడంలో భాగంగా హుస్నాబాద్ లో స్టీల్ బ్యాంక్, ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి సమాజానికి తనవంతుగా ఏదో ఒక మంచి కార్యక్రమం చేపట్టాలని కోరారు. మోదీ స్ఫూర్తితో తాను మోదీ గిఫ్ట్, పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందిరికీ ఉచితంగా సైకిళ్లను అందిస్తుండటం సంతోషంగా ఉందన్నరు. అతి త్వరలోనే నర్సరీ నుండి 6వ తరగతి చదివే విద్యార్థులందరికీ బ్యాగు, స్టీల్ వాటర్ బాటిల్, నోట్ బుక్స్, పెన్ను, పెన్సిల్ తో కలిపి మోదీ కిట్స్, ఇవ్వబోతున్నా. ప్రతి ఏరియాలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి క్రుషి చేస్తా. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు గల్లా ఎగరేసుకునేలా చేస్తా. అందుకోసం స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు క్రుషి చేస్తా. ఎవరు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే టెన్త్ విద్యార్థులకు బంపర్ ఆఫర్ ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవండి. సైకిల్ ను బహుమతిగా పొందండి, అని ఆఫర్ ఇచ్చారు. ఇకపై తాను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందజేస్తానని ప్రకటించారు. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదుగుతారనే దానికి సిద్దిపేట జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ లే నిదర్శనమన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో మోదీ గిఫ్ట్, పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే వందలాది మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, స్థానిక ఆర్డీవో, డీఈవో తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి దగ్గర ఘోర ప్రమాదం

■ ఇద్దరు డీఎస్పీలు దుర్మరణం

**జయభేరి, నల్గొండ, జూలై 26:**

విజయవాడ నుంచి హైదరాబాద్ వస్తున్న క్రమంలో హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదం నింపింది. ప్రమాదానికి గురైన స్కార్పియో కారు నడి రోడ్డుపై సినిమాల్లో చూపించినట్టు బొంగరంలా గిర్రున తిరిగింది. ఈ దెబ్బకు అందులో ప్రయాణం చేస్తున్న ఇద్దరు డీఎస్పీలు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారు.ఓ కేసు విచారణ కోసం ఏపీకి చెందిన ఇద్దరు డీఎస్పీలు, ఒక ఏఎస్పీ హైదరాబాద్ బయల్దేరారు. విజయవాడ నుంచి వస్తున్న వారు ప్రయాణించే స్కార్పియో యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపూర్ వద్ద ప్రమాదానికి గురైంది. వేగంగా ట్రావెల్ చేస్తున్న స్కార్పియో వాహనం ఎదురుగా ఉన్న లారీని ఓవర్ టేక్ చేయబోయింది. ఈ క్రమంలో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. డివైడర్‌ను ఢీ కొట్టిన వాహనం పల్టీలు కొడుతూ బొంగరంలా గిర్రున తిరిగింది. అలా గిర్రున తిరుగుతూ ఆగింది. ఈ ప్రమాద సమయంలో అందులో ప్రయాణిస్తున్న వారంతా ఇర్కుక్కుపోయారు. చుట్టుపక్కల వారు వచ్చి తీసే వరకు బయటకు రాలేకపోయాడు. స్థానికులు స్పందించి వారిని తీసేసరికి ఇద్దరు డీఎస్పీలు చనిపోయి ఉన్నారు. మిగతా ఇద్దరు తీవ్రగాయాలతో పడి ఉన్నారు. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒక ఏఎస్పీ పరిస్థితి విషమంగా ఉన్నట్టుచెబుతున్నారు. చనిపోయిన డీఎస్పీలు చక్రధర్‌రావు, శాంతారావుగా గుర్తించారు. గాయపడిన ఏఎస్పీ ప్రసాద్ పరిస్థితి విషమంగా ఉంది. బండి నడిపిన నర్సింగరావుకి కూడా తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను కామినేని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదం ఆ నాలుగు కుటుంబాల్లో పెను విషాదం నింపింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బోరున విలపిస్తూ ఆసుపత్రికి పరుగులు తీశారు. ప్రమాదంలో ఇంటెలిజెన్స్ వింగ్ డీఎస్పీల మృతి కలచి వేసిందన్నారు సీఎం చంద్రబాబు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# లేని ఫ్యూచర్ సిటీకి రోడ్డు అట.. దానికి 1660 కోట్ల కాంట్రాక్టు అట...

**జయభేరి, ఉప్పల్ :**

మల్లాపూర్ VNR Garden లో జరిగిన BRSV శిక్షణ తరగతుల్లో పాల్గొన్న KTR ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మిగతా ఎమ్మెల్యేలు BRSV రాష్ట్ర నాయకులు.



దేశంలో ఎక్కడా జరగని దిక్కుమాలిన కుమ్మక్కు రాజకీయం తెలంగాణలో జరుగుతున్నది.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిదికి ₹ 1137 కోట్ల అమృత్ కాంట్రాక్టు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ కు ₹ 1660 కోట్ల రోడ్ కాంట్రాక్టు.. ఇంతకన్నా దిగజారుడు రాజకీయం.. దౌర్భాగ్యపు దందా ఇంకోటి ఉంటదా సీఎం రేవంత్.. సీఎం రమేశ్ ఇద్దరి బాగోతం నేను బయటపెట్టడంతో కుడిదిలో పడిన ఎలుకలా ఇద్దరూ కొట్టుకుంటున్నారు. లేని ఫ్యూచర్ సిటీకి రోడ్డు అట.. దానికి 1660 కోట్ల కాంట్రాక్టు



అట... హెచ్సీయూ భూములు తాకట్టు పెట్టి 10 వేల కోట్లు దోచుకున్న.. లుచ్చా పనికి సహకరించినందుకు ఒక రోడ్డును క్రియేట్ చేశారు. నేను ఆనాడు చెప్పింది ఈనాడు రుజువైంది. దొంగతనం బయటపడటంతో.. అటెన్షన్ డైవర్షన్ కు పనికి రాని కథలు చెబుతుండ్రు. రూల్స్ ను బ్రేక్ చేయడం.. కాంట్రాక్టును అడ్డంగా అనుకున్న వాళ్లకు కట్టబెట్టడం నీ దోస్తు రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య నీ దోస్తు 10 వేల కోట్లు దోచుకునేందుకు సహకరించినందుకు నీకు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్.. 1660 కోట్ల కాంట్రాక్ట్ అని తేలిపోయింది. ఈ కుంభకోణాల నుంచి అటెన్షన్ డైవర్షన్ చేసేందుకు బీజేపీలో విలీనం అనే పనికిరాని, పస లేని చెత్త అంశాన్ని మళ్లీ తెరపైకి తెస్తున్నరు. తెలంగాణ ప్రజల కోసం పుట్టిన పార్టీ.. తెలంగాణ ప్రజల కోసం పోరాడే పార్టీ ఇప్పుడే కాదు.. ఎప్పటికీ ఏ పార్టీలో విలీనమయ్యే ప్రసక్తే లేదని తెలంగాణ ప్రజలకు తెలుసు. తాము ఇరకాటంలో పడిన ప్రతిసారి, ఇటు కాంగ్రెస్, అటు బీజేపీ ఈ పనికి రాని చెత్త అంశాన్ని తెరపైకి తెచ్చి తెలంగాణ ప్రజలను కన్ ఫ్యూజ్ చేయాలని చూస్తున్నారు. సీఎం రమేష్ సీఎం రేవంత్ ఇద్దరూ కలిసి వస్తే.. HCU ₹ 10000 కోట్ల స్కాం పైనా.. 1660 కోట్ల రోడ్ కాంట్రాక్ట్ స్కాంపై.. రెండిటిపైనా కలిసి చర్చకు సిద్ధం.



## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

■ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ కన్వెన్షన్ చక్రిపురంలో జరిగిన ECIL నారాయణ జూనియర్ కాలేజీ ఫ్రెషర్'స్ డే సెలబ్రేషన్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు ఫీజు మొత్తం తానే చెల్లిస్తాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంఛార్జి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ వేణు కుమార్ రెడ్డి, డీన్ పవన్ కుమార్, స్థానిక నాయకులు నేమూరీ మహేష్ గౌడ్, బైరీ నవీన్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీశైలం, ప్రసాద్ రెడ్డి, సురేష్ రెడ్డి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి విగ్రహం రాధాకృష్ణ మందిరం నుండి ఊరేగింపు



**జయభేరి, ఘట్కేసర్ :**

ఘట్కేసర్ మున్సిపల్ పరిధి బాలాజీ నగర్ లో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట శోభయాత్ర లో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పట్టణ పరిధి బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ బలరాం ముదిరాజ్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శ్రీ రేణుక అమ్మవారి విగ్రహం రాధాకృష్ణ మందిరం నుండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోని పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాలో నాయకులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## చంపాపేట్ డివిజన్ లో దీర్ఘకాలిక వరద నీటి సమస్యకు చెక్

■ డివిజన్ లో అభివృద్ధి పనులకు మొత్తం రూ.5.12 కోట్లు మంజూరు

**జయభేరి, ఎల్బీనగర్ :**

బాక్స్ డ్రైన్ నిర్మాణం కోసం రూ.4.69 కోట్ల నిధులు మంజూరు చేయించిన టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ. డివిజన్ లో అభివృద్ధి పనులకు మొత్తం రూ.5.12 కోట్లు మంజూరు. చంపాపేట డివిజన్ లో ఉదయ్ నగర్, పద్మా నగర్ కాలనీలలో వరద నీటి నాలా నిర్మాణ పనుల కోసం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ జీహెచ్ఎంసీ నుంచి నిధులు మంజూరు చేయించారు. ఫిబ్రవరి 12న జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో కలిసి మధుయాష్కీ గౌడ్ పద్మా నగర్ కాలనీ, ఉదయ్ నగర్ కాలనీలలో పర్యటించారు. వరద నీటి సమస్య పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ మేరకు బాక్స్ డ్రైన్ నిర్మాణానికి రూ .4.69 కోట్ల నిధులు మంజూరు చేయించారు. ఏ నాయకుడు పట్టించుకోకపోవడంతో చాలా ఏళ్లుగా ఇబ్బందులు పడిన ఆ కాలనీల ప్రజలకు మధుయాష్కీ నిధులు చేయించడంతో సమస్యకు విముక్తి లభించనుంది. అదేవిధంగా బైరామల్ గూడ టెంపుల్ వద్ద వరద నీటి కాలువ నిర్మాణానికి రూ.23 లక్షలు, బైరామాలు కూడా సీతారాం నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి 19. 80 లక్షలు మంజూరు చేయించారు.

# ఏనాడు జై తెలంగాణ అనని వ్యక్తి రేవంత్ రెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

BRSV రాష్ట్ర స్థాయి సదస్సులో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.



ఏనాడు జై తెలంగాణ అనని వ్యక్తి రేవంత్ రెడ్డి, జై డిల్లీ, జై సోనియా, జై మోదీ అంటడు. కెసిఆర్ ను తలుచుకోకుండా రేవంత్ ప్రసంగం ఉండదు. ఉద్యమ సమయంలో రాజీనామా చేయకుండా పారిపోయింది కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి. ప్రజలు తిరగబడితే జిరాక్స్ కాపీ స్పీకర్ కు ఇచ్చిన వ్యక్తి రేవంత్ రెడ్డి. ఉద్యమ కారులపై తుపాకీ పెట్టీ రైఫిల్ రెడ్డిగా మిగిలాడు. తెలంగాణ ద్రోహుల చరిత్ర రాస్తే బాబు పేరు మొదలు, రెండోది రేవంత్ రెడ్డి. సింహాలు చరిత్ర చెప్పనంత కాలం, వేటగాడు చెప్పిందే కథ అన్నట్లు ఉంటది. కెసిఆర్ పోరాటం, ఉద్యమం చరిత్రగా చెప్పాలి. లేదంటే అస్తిత్వం పై దెబ్బ పడుతుంది. అందరం ప్రజలకు వివరించాల్సి ఉంది. పుస్తకాల్లో కేసీఆర్ పేరు తొలగించాడు. తెలంగాణ తల్లి విగ్రహం మార్చాడు. బతుకమ్మ తొలగించాడు. అంబేద్కర్ విగ్రహానికి ఏనాడు దండ వేయలేదు. తెలంగాణ పోరాటం, ఉద్యమం చరిత్రను కనుమరుగు చేసే కుట్ర చేస్తున్నారు. ప్రపంచంలో ఏ పోరాటం అయినా యువత తోనే ప్రారంభం అవుతుంది. 1969 ఉద్యమం, మలి దశ, కెసిఆర్ నాయకత్వంలో జరిగిన పోరాటంలో యువత పాత్ర కీలకం. రాజకీయాల్లో ఎంతో మంది యువతను కెసిఆర్ తెచ్చారు. యువత నుండే నాయకత్వం పుడుతుంది. కెసిఆర్ విజనరీ నాయకుడు. రాజకీయ కక్ష సాధింపు నాకు వద్దు, తెలంగాణ ప్రగతి నాకు కావాలని చెప్పిన నాయకుడు, పని చేసిన నాయకుడు కేసీఆర్. నీళ్ళు, నిధులు, నియామకాలు ఉద్యమ ట్యాగ్ లైన్. గోదావరి, కృష్ణా జలాలను బీడు భూములకు మళ్లించింది కేసీఆర్. 62 లక్షల బడ్జెట్ మూడు లక్షల దాకా తెచ్చింది కేసీఆర్. 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకు దక్కేలా రాష్ట్రపతి ఉత్తర్వులు సాధించింది కేసీఆర్. నీళ్ళు ఆంధ్రాకు, నిధులు రాహుల్ గాంధీకి, డిల్లీకి. బాబుకు నీళ్ళు, రాహుల్ గాంధీకి నిధులు వెళ్తున్నాయి. బిజెపి, కాంగ్రెస్, టీడీపీ కలిసి తెలంగాణ పై కుట్రలు చేస్తున్నాయి. నీటి దోపిడీపై ఆ కుట్రలను బద్దలు కొట్టాలి.



## ఇండ్లు కోల్పోతున్న బాధితులకు TDR ఇవ్వాలి

**జయభేరి, ఘట్కేసర్ :**



ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ రాజేష్ ఆధ్వర్యంలో రైల్వే వంతెన నిర్మాణం ఇండ్లు కోల్పోతున్న బాధితులకు TDR ఇపించేందుకు ఏర్పాటు సమావేశంలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, TPO రాజీవ్ రెడ్డి. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఘట్కేసర్ మునిసిపల్ పట్టణంలో నిర్మిస్తున్న రైల్వే వంతెన నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న బాధితులకు TDR ఇపించి వారికి న్యాయం జరిగిలా చూడలాని ఉందేశం మన కాంగ్రెస్ ప్రభుత్వనికి ఉందని కావున పట్టణంలో బస్సుల రాకపోకలు లేక ప్రజలు పడుతున్న ఇబందిని దృష్టిలో పెట్టుకొని కోర్టుకు వెళ్లిన వారు TDR తీసుకోని ప్రజలకు సహకరించాలని కోరుతూ.. అదేవిధంగా 30 కోట్ల నిధులతో శివ రెడ్డి గూడా నుండి మాధవ రెడ్డి వంతెన వరకు నిర్మిస్తున్న 100 ఫీట్ల రోడ్డు విస్తరణ లో భాగంగా అధికారులు చెప్పిన విధంగా షాపుల ముందు పుత్ పత్ పైన ఉన్న షెడ్లు తొలగించుటకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరుతూ రానున్న రోజుల్లో ఘట్కేసర్ మునిసిపల్ పట్టణం అభివృద్ధి లో ముందుకి సాగుతుంది అని రాంపల్లి, నాగారం మున్సిపల్ లో అక్కడి ప్రజలు సహకరిస్తున్న తీరు మనం దృష్టిలో పెట్టుకొని మన HRDC, పట్టణ మునిసిపల్ అధికారులకు కూడా ప్రతి ఒక్కరు సంహరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, మొయినార్టీ అధ్యక్షులు ఫరూక్, మహేష్, కొమ్మిడి ప్రసాద్ రెడ్డి, పలుగుల శ్రీకాంత్ రెడ్డి, కొమ్మిడి శివ ప్రదీప్ రెడ్డి, కొమ్మిడి సాయి, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనహృదయ నేత దేవిరెడ్డి జన్మదిన వేడుకలు



**జయభేరి, ఎల్బీనగర్ :**

మన ప్రియతమ నాయకులు, ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా, మా జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున, జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దేవిరెడ్డి కమలా సుధీర్ రెడ్డి చేతుల మీదగా, మన మన్సూరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 400 మంది విద్యార్థులకు షూస్, సాక్స్, వాటర్ బాటిల్స్ మరియు స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు సేవ చేయగలిగే భాగ్యం కల్పించినందుకు ఆ భగవంతుడికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ, నాకు ఆదర్శమైన మా సుధీర్ అన్నకి మనందరి తరపున మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్, వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, నర్రి వెంకన్న, అత్తాపురం రాంచంద్రారెడ్డి, కోదండ సూరి, నాంపల్లి బాలరాజ్, నాంపల్లి మల్లేష్, అనిల్ కుమార్, సత్యం, పాతూరి నరేష్, ధనపాల్ గౌడ్, భాస్కర్, ప్రవీణ్, శ్రీధర్, అఖిల్ యాదవ్, శివ శంకర్, రవి, సతీష్, సాయి, భీంరాజ్, సైదులు, క్రాంతి, సురేష్, లక్ష్మీ, శ్రీలత, అరుణ, సుమతి, నర్సింహ, చిన్నా యాదవ్, నిఖిల్, స్కూల్ ప్రిన్సిపల్, స్టాఫ్, డివిజన్ సీనియర్ నాయకులు, నాయకులు, మహిళా విభాగం నాయకులు, మహిళలు, కాలనీ వాసులు, యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## అమరవీరులకు గవర్నర్ నివాళులు



**జయభేరి, సికింద్రాబాద్:**

కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం పాకిస్తాన్ పై విజయకేతనం ఎగురవేసి 26 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్గిల్ యుద్ధంలో అమరవీరుల త్యాగాన్ని స్మరించుకుంటూ విజయ్ దివాస్ పేరిట పరేడ్ మైదానంలోని అమరవీరుల స్థూపానికి మాజీ సైనిక అధికారులు విశ్రాంత సైనికులు నివాళులు అర్పించారు. సర్వమత ప్రార్థన నిర్వహించి అందరి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. నెలల తరబడి వీరోచితంగా పోరాడి భారతదేశ పతాకాన్ని ఉన్నత స్థాయిలోకి తీసుకెళ్ళిన అమరవీరులకు జోహార్లు అర్పించారు. భారత్ లోకి ప్రవేశించాలనుకున్న పాక్కు మూకల చొరబాటును సమర్థవంతంగా తిప్పికొట్టి భారత సైన్యం సత్తా చాటిందని గుర్తు చేసుకున్నారు.

## 32 అడుగులకు చేరిన గోదావరి

**జయభేరి, ఖమ్మం, జూలై 26:**



తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా వచ్చి చేరుతుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శనివారం ఉదయం ఏడు గంటల సమయానికి గోదావరి నీటిమట్టం 32.5 అడుగులకు పైగా నమోదైంది. నీటిమట్టం పెరుగుదల కారణంగా స్నాన ఘట్టాల వద్ద మెట్లు వరద నీటిలో మునిగిపోయాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహం కొనసాగితే భద్రాచలం వద్ద నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దుమ్ముగూడెం మండలం పరిధిలోని పర్ణశాల వద్ద నార చీరల ప్రదేశానికి వరద నీరు చేరడంతో పర్యాటకులను అనుమతించడం లేదు.చర్ల మండలంలోని తాలిపేరు జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. భద్రాచలం పట్టణంలోకి స్లూయిజ్ల ద్వారా వరద నీరు ప్రవేశించకుండా నిరోధించడానికి అధికారులు మోటార్లను ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై మండిపడ్డ సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి

**జయభేరి, హైదరాబాద్, జూలై 26:**

కౌశిక్ రెడ్డి రూపంలో కల్వకుంట్ల కుటుంబానికి కొత్త కుక్క దొరికిందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి మండిపడ్డారు.కౌశిక్ రెడ్డి కుక్కతో ఎట్లపడితే అట్లా మొరిగిస్తున్నారుకేసీఆర్ ఇంట్లో పడుకొని కొన్ని కుక్కలను పంపిస్తుండు ఎమ్మెల్యే అయి మతి భ్రమించి ఏమి మాట్లాడుతుండో అర్థం కాట్లేదునోరు అదుపులో పెట్టుకోక పోతే సన్నబియ్యం తింటున్న ప్రజలు బట్టలూడదీసి కొడతారు,రేవంత్ రెడ్డి గురించి మాట్లాడితే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళలు బట్టలూడదీసి ఉరికిచ్చి కొడతారని హెచ్చరించారు.తెలంగాణ యువత ఏకమై నీ లాంటి బిచ్చపు కొడుకులను ఉరికిచ్చి కొడతాంబయట తిరిగితే మా ఎక్కడ దొరికితే అక్కడ ఉరికిచ్చి కొడతారుముక్య మంత్రి ,మంత్రులు ఆపినా ప్రజలు ఆగరుస్పెషల్ హాకర్స్ ను పెట్టి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారు అంటుండు 16మందిని రుజువు చేస్తా అంటుండురుజువు చెయ్ కేటిఆర్ బయట పెడతాడో ఎవరు బయట పడతాడో తెలుస్తదినీలాంటి సన్నాసుల గురించి హ్యాకింగ్ చేస్తామామీకే గతి లేదు మీ ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన ఖర్మ మాకేం పట్టిందిహాకర్స్ ను పెట్టి దుకాణం పెట్టింది మీ నీకు బిస్కెట్స్ వేస్తున్న అన్న కేటిఆర్ దికౌశిక్ రెడ్డి బతుకేందో తెలంగాణ ప్రజలకు తెలుసుకాంగ్రెస్ ప్రభుత్వం లో రేవంత్ రెడ్డి ,మంత్రులు ఏ విధంగా పని చేస్తున్నారో అందరికి తెలుసు 18గంటలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

# కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్దే అజెండా

- తాడి తరలింపు త్వరలోనే మొదలవ్వుతుంది ఎంపీ సీఎం రమేష్
- మంచివారిని గెలిపించుకున్నాం అనే మంచి పేరు తెచ్చుకుంటాం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల



**జయభేరి, పరవాడ:**

ఉమ్మడి కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకొని చాలా మంచి పని చేసాము అని ప్రజలందరూ అనుకునే విధంగా పనిచేసే తీరుతామని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు.
శనివారం పెందుర్తి నియోజకవర్గం లోని 84 వ వార్డులో 1 కోటి 32 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్లు కాలువలు, వాటర్ ట్యాంకు లను అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మరియు విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు.
అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తన పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించడానికి ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకొని ఎంతో బాగా పనిచేస్తున్నారని, తమకు ఏమి కావాలన్నా ఢిల్లీ స్థాయిలో తనకున్న పలుకుబడితో పనులు వేగంగా జరగడానికి ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి అజెండాగా పనిచేస్తున్నామని, గ్రామాల్లో మరియు వార్డుల్లో అభివృద్ధి ఏమి కావాలన్నా తక్షణమే జరుగుతుందని ఆయన అన్నారు. అదే విధంగా నియోజకవర్గంలో ప్రధాన సమస్య అయిన తాడి తరలింపు విషయంలో ప్రభుత్వం ఏర్పడిన కొత్తలోనే ఎంపీ సీఎం రమేష్ తో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, త్వరలోనే తాడి తరలింపు జరిగి తీరుతుందని హామీ ఇచ్చారు.
అదేవిధంగా ఫార్మ పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగులకు పరిశ్రమలో పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించాలని ఫార్మా పరిశ్రమల అసోసియేషన్ సభ్యులతో మాట్లాడమని, ఫార్మా పరిశ్రమల్లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఎకరానికి ఒక ఉద్యోగం ఇచ్చే విధంగా వారికి ఆదేశాలు జారీ చేశామని అన్నారు.
చేసిన అభివృద్ధిని చెప్పుకోవడం తమకు ఇష్టం ఉండదని ఎందుకంటే అది మా బాధ్యత అని అన్నారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించినప్పుడు చేసినవి చెప్పుకోవడం కంటే జరగాల్సిన వాటి గురించి మాట్లాడుకోవడం ముఖ్యమని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ,కార్పొరేటర్ మాదంశెట్టి చిన్న తల్లి నీలబాబు, 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్,సాలాపు మోహన్, మాజీ ఎంపీపీ పైల జగన్నాథరావు, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, దుల్లా రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

**జయభేరి, తుర్కపల్లి, జూలై 26 :**

ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని మూల స్వరూప, కోట మల్లమ్మ ఇందిరమ్మ ఇండ్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని, బిస్మెట్ లెవెల్ వరకు రాగానే లక్ష రూపాయలు ఖాతాలో జమ చేస్తారని అన్నారు. గ్రామంలో 20 ఇందిరమ్మ ఇండ్లకు గాను 11 ఇండ్లు బిస్మిట్ లెవెల్ వరకు పూర్తయినట్టు తెలిపారు. మిగతా ఇండ్లు నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం ఏ విధంగా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఏజెన్సీ వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బొల్లారం నరసింహ, కారోబార్ ఎరుకల స్వామి గౌడ్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి



**జయభేరి, తుర్కపల్లి, జూలై 26 :**

విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం జరిగింది. బాధిత రైతు బిచ్చల ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే తన పాడి గేదెను మేతకు మేపడానికి వెళ్లే క్రమంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఉన్న ట్రాన్స్ఫారం వద్ద ఉన్న పచ్చగడ్డిని మేస్తుండగా కరెంటు షాక్ తో పాడి గేదే అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. రోజు సుమారు 6 లీటర్లు పాలిచ్చే లక్ష రూపాయల విలువగానే పాడి గేదే మృతి చెందడంతో బాధిత కుటుంబం కన్నీటి పర్యంతమయ్యారు. తమ జీవనోపాధి దెబ్బతిందని, బాధిత కుటుంబాన్ని విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు. కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ ల వద్ద రక్షణ కోసం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## వాసాలమర్రిలో ఘనంగా బోనాల పండుగ



**జయభేరి, తుర్కపల్లి, జూలై 26 :**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో శనివారం పెద్దమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు గ్రామ దేవతల పండుగల్లో భాగంగా మొట్టమొదట పెద్దమ్మ తల్లికి బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా గ్రామ మహిళలు పెద్ద ఎత్తున డప్పు, వాయిద్యాలతో అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు. ప్రతి ఏటా శ్రావణమాసం లో బోనాల పండుగను నిర్వహిస్తారు. అనంతరం ఆదివారం రోజున గ్రామంలోని అన్ని కులస్తుల వారు పోచమ్మ తల్లికి బోనాలను సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



**జయభేరి, తుర్కపల్లి, జూలై 26 :**

యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై తక్యుద్దీన్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో యువకులకు యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్, చైన్స్ స్నాచింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యదశ అనేది చాలా కీలకమైన దశ అని, ఈ దిశలో ఎలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా శ్రద్ధగా చదువుపై ఫోకస్ చేయాలని అన్నారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ వాటిపై విద్యార్థులు చిన్నప్పటి నుండే అవగాహన కలిగించుకొని వాటి బారిన పడకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రవి నాయక్, శ్రీనివాస్, యువకులు పాల్గొన్నారు.

# పేదవాడి కళ్ళలో ఆనందం నింపడమే ప్రజా ప్రభుత్వం ఉద్దేశ్యం

**జయభేరి, ఇబ్రహీంపట్నం :**




పేదవాడి కళ్ళలో ఆనందం నింపడమే ప్రజా ప్రభుత్వం ఉద్దేశ్యం.. గత 10 సంవత్సరాల్లో సంక్షేమానికి నోచుకోని ప్రజలకు 18 నెలల ప్రజా పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందిస్తున్నాం. రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి. శనివారం సాయంత్రం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో పెద్దఅంబర్ పేట పరిదిలోని తార కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేద ప్రజలకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నేతృత్వంలో ఇబ్రహీంపట్నం మరింత అభివృద్ధి అవుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గత ప్రభుత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంకి ఒక్క ఇల్లు.. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని.. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపు 3500 ఇందిరమ్మ ఇండ్లు.. 10 వేలకు పైగా రేషన్ కార్డులు.. రైతు భరోసా.. రైతు రుణమాఫీ.. గృహ జ్యోతి.. మహాలక్ష్మి.. సన్నబియ్యం.. సన్నాలకు బోనస్ చెల్లింపు.. మహిళలకు వడ్డీ లేని రుణాలు.. నిరుద్యోగులకు వేలాది ఉద్యోగాలతో పాటు మరెన్నో పథకాలు మంజూరు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సి హెచ్.బాస్కర చారి, పలువురు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రేస్ పార్టీ మున్సిపల్, మండల అధ్యక్షులు, నాయకులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్న రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి

**జయభేరి, పరవాడ:**



పరవాడ. రాంకీ యాజమాన్యం బరితెగించి సి ఈటిపీలో ఫార్మా ఘన వ్యర్థపదార్థాలను నిలవ చేయడం నిబంధనలకు విరుద్ధం దీనిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ల్యాండ్ ఫిల్ నిండిపోతే అక్రమంగా సీఈటిపీలోనే వేలాది టన్నులు వ్యర్థ పదార్థాలను నిలవంచటం వలన సమీపంలో ఉన్న గ్రామాలు పరవాడ, తానం గ్రామాలు మరింత కాలుష్యాన్ని గురవుతాయని పరవాడ మండలం తానం గ్రామంలో రైతులతో శనివారం జరిగిన సమావేశంలో గని శెట్టి. ఆవేదన వ్యక్తం చేశారు. రాంకీ యాజమాన్యం ఇప్పటికే సమీపంలో ఉన్న చెరువులు వర చెరువు, పెద్ద చెరువు, సన్యాసి చెరువు, మొల్లోడు గడ్డల్లోకి వ్యర్థ రసాయన జలాలను విడుదల చేస్తుందని దీనిపై కూటమి నేతలు కళ్ళుప్పగించుకుని చూస్తున్నారని అన్నారు. అత్యంత ప్రమాదకరమైన ఘన వ్యర్థాలను ల్యాండ్ ఫీల్డ్ లో మాత్రమే నిలవంచవలసింది పోయి గతంలో ల్యాండ్ ఫీల్డ్ కోసం కేటాయించిన స్థలం ల్యాండ్ ఫీల్డ్ పనికిరాదని ప్రభుత్వం నుండి అనుమతులు నిరాకరిస్తే అదే స్థలంలో ఈ కాలంలో రాంకీ యాజమాన్యం అక్రమంగా ఘన వ్యర్థాలను నిలవంచే ప్రక్రియ చేపట్టడం దుర్మార్గమని గని శెట్టి అన్నారు. రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు రాంకీ యాజమాన్యానికి నోటీసు ఇచ్చారని కానీ రాంకీ యాజమాన్యంపై పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రాంకీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు రాంకీ యాజమాన్యానికి భజన చేస్తున్నారని కనీసం కాలుష్యాన్ని కారణమైన రాంకీ యాజమాన్యంపై మాట్లాడడం లేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భరిణికం పరవాడ తానం ప్రజలతో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని గని శెట్టి హెచ్చరించారు. ఈ సమావేశంలో వగ్రీ సన్యాసిరావు, కన్నా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాండ్ ఏపీ ప్రమోషన్ కోసం...

- సింగపూర్ కు ఏపీ టీం

**జయభేరి, హైదరాబాద్, జూలై 26 :**



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్ నుంచి సింగపూర్ పయనమయ్యారు. ఈ పర్యటనలో సీఎం చంద్రబాబు వెంట మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, పి.నారాయణ, ఉన్నతాధికారులు కూడా పాల్గొంటారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్ ద్వారా పెట్టుబడుల సాధన కోసం చంద్రబాబు బృందం సింగపూర్ లో 5 రోజుల పాటు పర్యటించనుంది. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రముఖ సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు, ఇండస్ట్రియలిస్టులతో భేటీ కానున్నారు. సింగపూర్ లో తెలుగు దయాస్పొరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమానికి కూడా చంద్రబాబు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి సింగపూర్, మలేషియా, ఇండోనేషియాలోని తెలుగు పారిశ్రామికవేత్తలు హాజరుకానున్నారు. ఫిలిప్పీన్స్, థాయ్ లాండ్ నుంచి కూడా వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఏపీ ఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి 1,500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ భారీ సదస్సుకు సింగపూర్ లోని వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఏపీ నిరుద్యోగ యువతకు దేశంలోనే కాకుండా వివిధ దేశాల్లో ఉద్యోగ అవకాశాలపై ఈ సదస్సులో చర్చించనున్నారు. వివిధ దేశాల తెలుగు వారిని ఏపీ అభివృద్ధిలో భాగస్వాములను చేయడంపై చర్చించనున్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ4 కార్యాచరణలో భాగస్వాములు కావాలని తెలుగు పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలను సీఎం చంద్రబాబు కోరనున్నారు. పలు దేశాలకు ఏపీ నుంచి ఎగుమతులు పెంచడానికి ఎన్నారైల ద్వారా ప్రణాళికలపై చర్చించనున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలపై చర్చించనున్నారు. సీఎం చంద్రబాబు బృందం సింగపూర్ పర్యటనలో భాగంగా... స్పోర్ట్స్, పోర్ట్స్ సహా వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను సందర్శించనున్నారు.




## కింగ్ డమ్ పైనే అందరి చూపు

**జయభేరి, హైదరాబాద్, జూలై 26 :**

రౌడీ బాయ్ 'ది' విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన తాజా సినిమా 'కింగ్‌డమ్'. జూలై 31న థియేటర్లలో విడుదల. అయితే విడుదలకు వారం ముందు సినిమా చూసిన సెలబ్రిటీల జాబితాలో 'అర్జున్ రెడ్డి', 'కబీర్ సింగ్', 'యానిమల్' చిత్రాల దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఉన్నారు. కింగ్‌డమ్' విడుదల సందర్భంగా హీరో విజయ్ దేవరకొండ, దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో కలిసి సందీప్ రెడ్డి వంగా పాడ్ కాస్ట్ చేశారు. అందులో ఆయన మాట్లాడుతూ... ''నేను కొన్ని విజువల్స్ చూశా. గౌతమ్ నాకు చూపించాడు. మస్త్ ఉన్నాయ్ విజువల్స్. మీ చేతుల్లో ఒక సూపర్ హిట్ ఉంది'' అని చెప్పారు. ఆ వెంటనే 'హోప్ ఫుల్లీ' అని దర్శకుడు గౌతమ్ తిన్ననూరి అంటే... ''హోప్ ఫుల్లీ కాదు, తప్పకుండా సినిమా సూపర్ హిట్ అవుతుంది. సినిమా మంచిగా ఉంది. విజయ్ దేవరకొండ బావున్నాడు. యాక్షన్ బావుంది. పెర్ఫార్మన్స్‌లు బావున్నాయి. మొత్తం సినిమా చూపించి ఉంటే బావుండు'' అని చెప్పారు సందీప్ రెడ్డి వంగా.అప్పుడు విజయ్ దేవరకొండ ''యాక్చువల్లీ, మేం మొత్తం సినిమా చూపిద్దామని అనుకున్నాం. అనిరుధ్ సంగీతంతో సినిమా చూపించాలని గౌతమ్ తిన్ననూరి అనుకున్నాడు'' అని చెప్పారు. నేపథ్య సంగీతం లేకుండా సినిమా చూసినా బావుందని సందీప్ రెడ్డి వంగా వివరించారు.విజయ్ దేవరకొండ సరసన 'కింగ్‌డమ్' సినిమాలో 'మిస్టర్ బచ్చన్' భామ భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించారు. ఇందులో హీరోకి అన్నయ్యగా సత్యదేవ్ నటించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రొడ్యూస్ చేస్తున్నారు. తమిళంలోనూ సినిమా విడుదల కానుంది. అక్కడ విజయ్ దేవరకొండకు సూర్య డబ్బింగ్ చెప్పారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్

**జయభేరి, తుర్కపల్లి, జూలై 26 :**

తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన దాసరి బాలగురవయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాంగల బాలకృష్ణ ,జూపల్లి పాండు, దాసరి గురు శ్రీశైలం, జూపల్లి రాజు, జూపల్లి ప్రభాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్లో పోలీసుల తనిఖీలు

**జయభేరి, సికింద్రాబాద్:**

సికింద్రాబాద్ లోని టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్లో పోలీసులు తనిఖీలు జరిపారు. బాధిత మహిళ పిల్లల కోసం టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ను ఆశ్రయించింది. తన భర్త వీర్య కణాలతో సంతానం కలిగించాలని కోరింది. వేరే వారి వీర్యకణాలతో వైద్యురాలు సంతానం కలిగించింది. అనుమానం వచ్చి దంపతులు డీఎన్ఏ టెస్ట్ చేయించారు. కడుపులో ఉన్న శిశువు డీఎన్ఏ వేరే వారిదిగా తేలడంతో పోలీసులను ఆశ్రయించారు. దంపతుల ఫిర్యాదు మేరకు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్పై పోలీసులు దాడులు జరిపారు.

# ఆత్యాచారానికి కారణమాయ్యిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- పరవాడ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా డిమాండ్

**జయభేరి, పరవాడ:**




అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం కోనం పాలెం దాబాలో పనిచేస్తున్న 13 ఏళ్ల బాలిక దాబా ఓనర్ కొడుకు ఆ బాలిక మీద అత్యాచారానికి పాల్పడ్డారు దీని మీద అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో పరవాడ జేఎన్ఎంఆర్ కాలనీలో ఐద్వా మండల అధ్యక్షులు నంద్యాల బంగారమ్మ,సెక్రటరీ దుంపల అన్నపూర్ణ ఆధ్వర్యంలో అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని బెంగాల్ నుంచి వచ్చి ఆ అమ్మాయి దాబాలో పనిచేస్తుందని అమ్మాయిని లాక్కొని అత్యాచారం చేశారు అని ఇది చాలా దుర్మార్గం అని అమ్మాయికి భాష రాకపోవడంతో బాషా తెలిసిన వారితో చెప్పి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందని దీనిపై పోలీసు అత్యాచారం చేసిన నిందితుడి మీద ఎటువంటి యాక్షన్ తీసుకోకాపోవడం చాలా అనుమానాలకి దారి తీస్తుందని అత్యాచారం జరగలేదని అబ్బాయిలు లైంగికంగా వేధించారని చెబుతున్నారు ఇది చాలా దుర్మార్గం అని అన్నారు.పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ బ్రతుకుతున్నారని అలాంటి వారిపై ఇలా లైంగిక వేధింపులు గురి చేయడం అన్యాయం అని దీని మీద ఐద్వా మహిళా సంఘం తీవ్రంగా ఖండిస్తోందని ఆ అమ్మాయికి న్యాయం చేయాలని ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలని వెనకాల ఎవరైతే ఉన్నారో వాళ్ళని కూడా శిక్షించాలని మహిళా సంఘం గా డిమాండ్ చేస్తున్నాం లేని పక్షములో పెద్ద ఎత్తున ఆందోళన చేసి అమ్మాయికి రక్షణ కల్పించమని అడుగుతాం ఈ కార్యక్రమంలో మాన్యాల బంగారమ్మ, తుంపాల అన్నపూర్ణ,కే లక్ష్మి,వి మంగమ్మ,కే అబద్ధం,ఆర్ రవణమ్మ,కే గౌరీ .సీతమ్మ,రమాదేవి. లక్ష్మి,వరలక్ష్మి లక్ష్మి రత్నం,సునీత .గోపాల్ రావు, అరుణ, వరలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కుమ్మర్ల తొలి బోనం జాతరను జయప్రదం చేయండి

- ఏరుకొండ రాము

**జయభేరి, కొండమల్లేపల్లి :**

కుమ్మర్ల శ్రావణమాస తొలి బోనాల జాతర కమిటీ అధ్యక్షురాలు ఏడుకొండల సత్యవతి వెంకటేశం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నిర్వహించే కుమ్మర్ల బోనాల జాతరను జయప్రదం చేయాలని కుమ్మర శాలివాహన సంఘం కొండమల్లేపల్లి మండల కన్వీనర్ ఏరుకొండ రాము కోరారు. ధర్వేశిపురం శ్రీ ఎల్లమ్మ అమ్మవారి సన్నిధిలో ఈ బోనాల కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. కొండమల్లేపల్లి మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఉన్న కుమ్మర్లు ఈ బోనాల కార్యక్రమంలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. హిందూ సంప్రదాయం ప్రకారం గ్రామాలలో అతి పవిత్రంగా నిర్వహించే బోనాల కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదట కుమ్మర్లచే ప్రారంభించబడుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో ఘనంగా నిర్వహించుకునే పండుగను జిల్లా స్థాయిలో ఈసారి నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. కుమ్మరులంతా ఐక్యతతో బోనాల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## పూస్తే మట్టెలు అందజేసిన వెంకటేష్




**జయభేరి, గజ్వేల్, జూలై 27 :**

పేదింటి పెండ్లికి పూస్తే మట్టెలు అందజేసి శ్రీ నూతన గౌడ సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండుకాడి వెంకటేష్ అండగా నిలిచారు. వర్గల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన అచయపల్లి మల్లేష్ పద్మ కూతురు మౌనిక వివాహానికి పూస్తే మట్టెలు అందజేసి ఆర్థికగా తోడున్నారు.ఆడబిడ్డలకు పూస్తే మట్టెలు సహాయం చేస్తూ తనకు తోచిన సహాయం చేస్తున్నానని తెలిపారు. దయానియ స్థితిలో ఉన్న ఆ పేద కుటుంబాని అదుకోవడానికి చిరు సహాయం అందించామన్నారు. ఇకముందు కూడా వీలైనంత వరకు సహాయం చేస్తానని వారు తెలిపారు.

## రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీపీ పైల దంపతులు

**జయభేరి, పరవాడ:**



పరవాడ మండలం రాంకీ ఫార్మాసిటీ హబ్ నందు శ్రావణ మాసం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి నాలుగోవ వార్షికోత్సవం సందర్భంగా వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు, పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ దంపతులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎంపీపీ పైల దంపతులకు రాంకీ హెచ్. ఆర్ హెడ్ గిరిధర్ బక్షి, రాంకీ యాజమాన్యం, వేద పండితులు పూర్ణకుంభంతో సంప్రదాయంగా ఆహ్వానించారు.

అనంతరం అర్చకులు వేదమంత్ర ఆశీర్వచనాలతో తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే ఈ రాజరాజేశ్వరి అమ్మవారి వార్షికోత్సవ కార్యక్రమానికి ఆహ్వానిస్తూ, అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అమ్మవారి చల్లని చూపు ఈ ప్రాంత ప్రజల పై ఎల్లప్పుడూ ఉండాలని, సుభిక్షంగా ఆనందంగా ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నాను తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ మాజీ సర్పంచ్ పైల అప్పారావు, మాజీ ఆర్.ఈ.సి.ఎస్ చైర్మన్ చల్ల కనకరావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

- రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు.

**జయభేరి, పరవాడ:**



పరవాడ మండలం జవహర్లాల్ నెహ్రూ ఫార్మా సిటి రామ్ కీ కమర్షియల్ హబ్ లో కొలువై ఉన్న శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారిని శనివారం తెదేపా సీనియర్ నేత,మాజీ మంత్రి,మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి దర్శించుకున్నారు. మూడు రోజులు పాటు జరగనున్న అమ్మవారి వార్షికోత్సవాల్లో భాగంగా రామ్ కీ యాజమాన్యం ఆహ్వానం మేరకు బండారు విశిష్ట అతిథిగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు స్వీకరించారు. వార్షికోత్సవానికి విచ్చేసిన మాడుగుల ఎమ్మెల్యే బండారుకు రామ్ కీ సిఈఓ లాల్ కృష్ణతో పాటు యాజమాన్య పెద్దలు ఘనంగా స్వాగతం పలకగా వేద బ్రాహ్మణులు పూర్ణ కుంభంతో స్వాగతించి గోత్రనామాలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ.. ప్రతియేటా రాజరాజేశ్వరి అమ్మవారి వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి కృపా కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. బండారుతో పాటు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, తెదేపా నాయకులు రొంగలి గోపాలకృష్ణ, మేడిశెట్టి బాలాజీ నాయుడు, బంధం వెంకటరమణ, ఇందల కొండలరావు, కలిదిండి రామకృష్ణరాజు, గొర్లి శ్రీనివాస్, పైల చిన అక్కునాయుడు, లోకిరెడ్డి అభినాయుడు, గొర్లి శ్రీనివాసరావు, బొండా తాతారావు, దాట్ల గణేష్ రాజు, గండి మహేష్ తదితర తెదేపా నాయకులు అమ్మవారి వార్షికోత్సవంలో పాల్గొన్నారు.

## లాప్ టాప్, సెల్ ఫోన్ దొంగల అరెస్ట్ 3 లాప్ టాప్స్, 12 సెల్ ఫోన్స్ రికవరి

- రిమాండ్ కి తరలింపు

**జయభేరి, మేడిపల్లి :**







లాప్ టాప్, సెల్ ఫోన్ లను దొంగలించే ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి జైలుకి పంపిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లాకు చెందిన మాధురి శ్రీలక్ష్మి (24),తండ్రి పెద్ద కాశీ రెడ్డి, తన స్నేహితురాలితో కలిసి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్, కెనరానగర్ లో జీ ఏం ఆర్ గర్ల్స్ హాస్టల్ లో ఉంటూ ప్రయివేట్ జాబ్ చేసుకుంటుంది. ఈ నెల 20 న తమ రూమ్ లో 3 లాప్ టాప్ లు పోయాయని మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. పోలీసులు ధర్యాప్తు చేయగా సీసీ పుటెజీ ద్వారా నిందితులను గుర్తించారు. వీరిని పట్టుకుని విచారించగ వీరు కర్ణాటక రాష్ట్రం, శివమోగ్గాకు చెందిన ముగ్గురు నిందితులు ఏ1 దీపిక (27), ఈమె అక్క పిల్లలు విద్యార్థులు ఏ2 బస్వరక(21), ఏ3 సూర్య (22) లను పట్టుకున్నారు. వీరు కర్ణాటక నుండి వచ్చి లాడ్జ్ లో ఉంటూ ఈ నేరలకు పాల్పడుతున్నారని విచారణలో తెలిందని, తనిఖీ చేయగా హైటెక్ సిటిలో కూడా 12 సెల్ ఫోన్ లు దొంగలుంచినట్టు తేలింది.వీరి నుండి 3 లాప్ టాప్స్, 12 సెల్ ఫోన్స్ రికవరి చేసి నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగింది.



## చేయూత పెన్షన్ దారుల యుద్ధభేరి మహాసభ

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండలో వి హెచ్పి ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఆగస్టు 13న జరగబోయే అన్ని రకాల చేయూత పెన్షన్ దారుల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో వారు కోరారు ఈ కార్యక్రమంలో గుద్దేటి సైదులు, శ్రీరామదాసు వెంకటాచారి, గోగికార్ కిషన్ లాల్, పచ్చిపాల కృష్ణయ్య యాదవ్, నేతల అంజయ్య యాదవ్, కేతావత్ రమేష్ నాయక్ ,మూడవ దీప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం కె ఆర్ కళాశాలలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కార్గిల్ విజయ దినోత్సవం సందర్భంగా ఎన్సీసీ విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ సైనికుల ధైర్యసాహసాలను కొనియాడుతూ వీర జవానులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జి. కోటయ్య, సి. హెచ్. లింగమయ్య,సి హెచ్ లింగారెడ్డి, డా. ఎం. ప్రభాకర్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేనావత్ రాము నాయక్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్



**జయభేరి, దేవరకొండ :**

భారతీయ జనతా పార్టీ దేవరకొండ మండల అధ్యక్షులు నేనావత్ రాము నాయక్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా రిటైర్డ్ మిలటరీ జవాన్ వరికుప్పల శ్రీనివాస్ ని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర బిక్షపతి, దస్రూ నాయక్, జయరాం నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిక్ భాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవంలో జక్క వెంకటరెడ్డి



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పిఅండ్ టికాలనీ హెచ్ డిఎఫ్ సి బ్యాంక్ వెనకాల క్రిక్ బాక్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి వారు మాట్లాడుతూ.. యువతలో క్రీడా స్పూర్తిని నూరిపోసేందుకు ఆటలు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని "క్రీడలు వ్యక్తిత్వాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా టెక్నాలజీ ఆధారిత జీవనశైలిలో యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరచడం అభినందనీయం. భాక్స్ క్రికెట్ వంటి పోటీలతో వారి దేహపుష్టికి తోడు, మానసిక ఉల్లాసం కూడా కలుగుతుంది," అని అన్నారు. క్రిక్ బాక్స్ఏర్పాటు చేసిన నరేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త కిషోర్ గౌడ్, మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, పీర్జాదిగూడ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






## చిత్రపురి కాలనీ పై వచ్చే ఆరోపణలకు క్లారిటీ ఇచ్చిన చిత్తపురి కాలనీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్

**జయభేరి, హైదరాబాద్:**

చిత్రపురి కాలనీ పై కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ఆరోపణలతో కూడిన వ్యాఖ్యలు మీడియాలో వినిపిస్తూ ఉన్నాయి. వాటిపై ఒక క్లారిటీ ఇస్తూ చిత్రపురి కాలనీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్ మీడియాతో సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో చిత్రపరి కాలనీలో కొత్తగా నిర్మించబోతున్న సఫైర్ సూట్, రో హౌసెస్, డూప్లెక్స్ తదితర నిర్మాణాలకు సంబంధించి అలాగే టవర్స్ కి సంబంధించిన వాటిపై మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. సాధారణంగా చిత్రపురి కాలనీలో ఆరు నెలలకు ఒకసారి సమావేశం జరుగుతుంది. ఆ సమావేశంలో అందరం ఒక కుటుంబ సభ్యులు లాగా కూర్చుని మాట్లాడుకుని మాకు ఉన్న సమస్యల గురించి చర్చించుకుంటాము. కానీ ఈ మధ్యకాలంలో కొంతమంది ఈ సమావేశంలో మాట్లాడకుండా చలో ఫిలిం ఛాంబర్, చలో గాంధీభవన్ అంటూ బయటికి వస్తున్నారు. వారిలో అసలు చిత్రపురి కాలనీకి సంబంధం లేని వారు కూడా ఉండటం ఆశ్చర్యకరంగా అనిపిస్తుంది. కాలనీలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నట్లు, అలాగే కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు మాట్లాడుతున్నారు. ఈ కారణంగా కాలనీలో ఉండే ఎంతోమంది కొన్ని భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికే చిత్రపురి కాలనీ ఎన్నో సంవత్సరంలో ఉంది. ఆ సమస్యల నుండి ఎలా బయటపడాలి అని ఒక కుటుంబం లాగా అందరం కలిసి ముందుకు వెళ్తున్నాము. అవినీతి జరిగింది అంటూ మా దగ్గర ఆధారాలు ఉన్నాయని మాట్లాడేవారు వారి దగ్గర ఉన్న ఆధారాలు తీసుకుని వస్తే బహిరంగంగా మాట్లాడేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసాము. కాని ఎవరు రాలేదు. అంతేకానీ ఈ సమావేశం వ్యక్తిగతమైనది కాదు. చిత్రపురి కాలనీలో 4713 కుటుంబాలు ఇప్పటికే నివాసం ఉంటున్నారు. 700 నుండి 850 కోట్ల మధ్య ఉన్న చిత్రపురి కాలనీ పై సుమారు 3000 కోట్లకు పైగా అవినీతి జరిగినట్లు మాట్లాడుతున్నారు. చిత్రపురి కాలనీ స్థలం ఉచితంగా రాలేదు. ఆరోపణలు చేసే వారితో బహిరంగంగా మాట్లాడేందుకు ఈరోజు లైవ్ పెట్టి మరి మీడియా సమక్షంలో మాట్లాడేందుకు ఈ సమావేశానికి రావడం జరిగింది. కోర్టులో ఉన్న కొన్ని విషయాలపై నేను మాట్లాడలేను కాని మిగతా వాటిపై నేను మాట్లాడతాను " అంటూ మీడియా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

## ప్రొఫెసర్ ఎంత పనిచేశాడో...



**జయభేరి, హైదరాబాద్, జూలై 26:**

హైదరాబాద్ జేఎన్‌టీయూలో ఓ ప్రొఫెసర్ చేసిన పొరపాటుతో 138 మంది విద్యార్థులు తమ చివరి సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిల్ అయ్యారు. ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ సబ్జెక్టు జవాబు పత్రాలను తప్పు ప్రశ్నపత్రంతో దిద్దడమే దీనికి కారణం. ఓ విద్యార్థి ఫిర్యాదుతో తప్పును గుర్తించిన అధికారులు, సరిచేసిన ఫలితాలను ప్రకటించారు. దీంతో ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారు, అయితే ప్రొఫెసర్ నిర్లక్ష్యంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.హైదరాబాద్ జేఎన్‌టీయూలో ఓ ప్రొఫెసర్ చేసిన చిన్న తప్పు కారణంగా మూడు కాలేజీలకు చెందిన 138 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. పరీక్షా ఫలితాలు ఆలస్యంగా వెలువడటం, అందులోనూ తమ పిల్లలు కీలకమైన సబ్జెక్టులో ఫెయిల్ కావటం తెలిసి తల్లిదండ్రులు, విద్యార్థులు తీవ్ర ఆందోళన, ఆవేదన వ్యక్తం చేశారు. ఓ విద్యార్థి చేసిన ఫిర్యాదుతో పొరపాటును అధికారులు గుర్తించిన అధికారులు ఫలితాలను సరిచేసి తిరిగి ప్రకటించారు. వివరాల్లోకి వెళితే.. గత నెలలో జరిగిన జేఎన్‌టీయూ బీటెక్ నాలుగో ఏడాది రెండో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఈ నెల 17న విడుదల చేశారు. ఈ ఫలితాల్లో చివరి ఏడాదిలో ఉండే క్రెడిట్ బేస్డ్ సబ్జెక్ట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ లో శ్రీదత్త, మల్లారెడ్డి, షాదన్ కాలేజీలకు చెందిన 138 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ఇంజినీరింగ్ చివరి సంవత్సరంలో ఉన్న విద్యార్థులు కీలకమైన సబ్జెక్టులో ఫెయిల్ అవ్వడం వారిని తీవ్ర మనోవేదనకు గురిచేసింది. దీనివల్ల తమ భవిష్యత్తు, ఉన్నత విద్య అవకాశాలు దెబ్బతింటాయని ఆవేదన చెందారు.శ్రీదత్త కాలేజీకి చెందిన ఒక విద్యార్థికి ఈ ఫలితాలపై అనుమానం వచ్చి జేఎన్‌టీయూ పరీక్షల విభాగానికి మెయిల్ చేశాడు. EIA సబ్జెక్టులో ఇంతమంది ఫెయిల్ అవ్వడానికి అవకాశం లేదని, మరోసారి ఫలితాలను చెక్ చేయాలని కోరాడు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఫలితాలను తనిఖీ చేయగా.. నిజంగానే 138 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు గుర్తించారు. ఆ తర్వాత వారి జవాబు పత్రాలను పరిశీలించగా.. వాటిని దిద్దిన ప్రొఫెసర్ ఘోరమైన పొరపాటు చేసినట్లు తేలింది. పరీక్ష ఉదయం, సాయంత్రం రెండు సెషన్లలో వేర్వేరు ప్రశ్నపత్రాలతో ఎగ్జామ్ నిర్వహించారు. అయితే ఆ ప్రొఫెసర్ ఉదయం ప్రశ్నపత్రంతోనే సాయంత్రం సెషన్ జవాబు పత్రాలను కూడా దిద్దినట్లు గుర్తించారు.ఈ తప్పిదాన్ని గుర్తించిన వెంటనే.. అధికారులు సాయంత్రం ప్రశ్నాపత్రంతో జవాబు పత్రాలను మళ్ళీ దిద్దించారు. ఫలితంగా, ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారు. గురువారం రాత్రి సరిచేసిన ఫలితాలను తిరిగి ప్రకటించారు. ఈ వార్త తెలియగానే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ఒక ప్రొఫెసర్ నిర్లక్ష్యం కారణంగా ఇంతమంది విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురికావడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన జేఎన్‌టీయూ పరీక్షల పర్యవేక్షణలో లోపాలను ఎత్తి చూపిందని అంటున్నారు.

# భూమి అంతా స్కాన్ చేయనున్న ఇస్రో

**జయభేరి, నెల్లూరు, జూలై 26 ;**



ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి జూలై 30న నిసార్ ఉపగ్రహం లాంచ్ కానుంది. ఇస్రో, నాసా సంయుక్తంగా ఈ ఉపగ్రహాన్ని రూ.13,000 కోట్ల (1.5 బిలియన్ డాలర్లు) వ్యయంతో అభివృద్ధి చేశాయి. దీంతో భూమి మొత్తాన్ని 12 రోజుల్లో స్కాన్ చేయవచ్చు. ఇది భూమికి సంబంధించి అత్యంత కచ్చితమైన రీతిలో చిత్రాలను అందించనుంది.ఇది భారత్, అమెరికాల మధ్య స్పేస్ కోపరేషన్‌లో చారిత్రక ఘట్టంగా చెప్పుకోవచ్చు. నిసార్ అంటే నాసాఇస్రో సింథటిక్ అపర్చర్ రాడార్. ఈ మిషన్ అంతర్జాతీయ స్థాయిలో వాతావరణ మార్పులు, ప్రకృతి విపత్తుల అంచనా, పర్యావరణ పరిశీలనలో విప్లవాత్మక మార్పు తీసుకురానుంది.నిసార్ రెండు రాడార్ ఫ్రీక్వెన్సీలతో పనిచేసే ప్రపంచపు మొట్టమొదటి ఉపగ్రహం. నాసా Lబ్యాండ్, ఇస్రో Sబ్యాండ్ వేర్వేరు రాడార్‌లు పనిచేస్తాయి. ఉపగ్రహ బరువు 2,392 కిలోగ్రాములు. దీన్ని ఇస్రో GSLVF16 ద్వారా 743 కిలోమీటర్ల ఎత్తులో సన్‌సింక్రనస్ కక్షలో ప్రవేశపెడతారు. దీంతో ఇది పగలు, రాత్రి, వర్షం వంటి పరిస్థితులకు అతీతంగా స్థిరమైన డేటాను సేకరిస్తుంది. ప్రతి 12 రోజులకు భూమి ఉపరితల చిత్రాలను చాలా స్పష్టతతో తీస్తుంది.

**రికార్డు స్థాయి పెట్టుబడి**

ఇప్పటివరకు నిర్మించిన భూ పరిశీలన ఉపగ్రహాలలో అత్యంత ఖరీదైనది నిసార్. ఇందులో 12 మీటర్ల పొడవుతో మెష్ యాంటెన్నా, అధునాతన డ్యూయల్ రాడార్ వ్యవస్థ ఉన్నాయి. భూమిపై కిలోమీటర్ స్థాయిలో జరిగే మార్పులను సైతం గుర్తిస్తుంది. భూకంపాలు, హిమనీనదాలు కరిగిపోవడం, భూమి కుంగిపోవడం వంటి అంశాలను అంచనా వేయడంలో ఇది కీలకంగా పనిచేస్తుంది.ఇస్రో ఈ ప్రాజెక్టులో రూ.788 కోట్లు ఖర్చు చేస్తోంది. చేసిన ఖర్చు కంటే ఇస్రోకు అందే ప్రయోజనాలు ఎక్కువే.


**ఈ ప్రయోజనాలు పొందుతాం..**

- భూకంపాలు, వర్షాలు, నేలపాతాలు ముందే గుర్తించే సామర్థ్యం
- నేల తడితనం, పంట స్థితి మానిటరింగ్ ద్వారా వ్యవసాయ ప్రణాళికలో మెరుగుదల
- హిమనదాలు కరిగిపోవడం, అడవుల్లో ప్రతికూల పరిస్థితులు, తడిప్రాంతాల మార్పులను గమనించే సామర్థ్యం
- విపత్తుల వేళ సాయం, వాతావరణ విధానాలకు సహకారం
- నిసార్ డేటా ప్రపంచవ్యాప్తంగా ఉచితంగా అందుబాటులో ఉంటు ఇది భారత శాస్త్రీయ, వాతావరణ పరిశోధనకు ప్రపంచంలో గొప్ప స్థానాన్ని అందిస్తుంది. ఉపగ్రహ ప్రయోగం కేవలం భారత్అమెరికాకే కాదు, భూమి మొత్తానికి మిషన్‌లాంటిది. మానవతా దృష్టితో రూపొందిన మిషన్ ఇది.

**డ్యూయల్ రాడార్‌లు ఎలా పనిచేస్తాయి?**

- నాసా ఎల్‌బ్యాండ్ రాడార్ భూమి, అడవులు, మంచు, లోతైన నేల నిర్మాణాలను గమనిస్తుంది
- ఇస్రో ఎస్‌బ్యాండ్ రాడార్ పంటల నిర్మాణం, మెల్లిగా మారే నేల భాగాలు, ఉపరితల వ్యత్యాసాలను గుర్తిస్తుంది
- ఈ రాడార్‌లు 5 నుంచి 10 మీటర్ల రిజల్యూషన్‌తో 242 కిలోమీటర్ల వరకు చిత్రాలు తీస్తాయి.


# నిండుకుండలా మారిన ప్రాజెక్టులు



**జయభేరి, హైదరాబాద్, నల్గొండ, మహబూబ్ నగర్, జూలై 26 :**



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా వివిధ ప్రాజెక్టులలో నీటి మట్టాలు పెరుగుతున్నాయి. కర్ణాటకలోని జలాశయాల నుంచి నీటిని విడుదల చేస్తుండటంతో జూరాలకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టులోకి 80 వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా, 7 గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద కొనసాగుతుంది. ఇన్ ఫ్లో 1,49,526 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులుగా ఉంది. ప్రస్తుతం 882.80 అడుగులుగా ఉంది. శ్రీశైలం నుంచి నీటితో నాగార్జునసాగర్ నిండుకుండలా మారింది.ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 579 అడుగులుగా కొనసాగుతుంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 279 టీఎంసీలుగా కొనసాగుతుంది. ఇన్ ఫ్లో 120635 క్యూసెక్కులు కాగా ఔట్ ఫ్లో 6598 క్యూసెకులుగా కొనసాగుతుంది. సాగర్ నుంచి కుడి కాలువ ద్వారా 511 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 3,972 క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీ ద్వారా 1,800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నిర్మల్ జిల్లాలో ప్రధాన ప్రాజెక్టులో వరద నీరు ఆశించిన స్థాయిలో రాకపోవటంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం గత ఏడాది కంటే తక్కువగా నమోదు అవుతుంది. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 10.91 అడుగులు(90) టీఎంసీలు కాగా ప్రస్తుతం 10.68(21) టీఎంసీలు మాత్రమే నీరు నిల్వ ఉంది. గత ఏడాది ఇదే సీజన్‌లో 10.71(29 టీఎంసీలు) నీరు నిల్వ ఉంది. గోదావరి పరిహాక ప్రాంతమైన మహారాష్ట్రలో భారీ వర్షాలు లేకపోవడంతో ప్రాజెక్టులోకి స్వల్పంగా 26.05 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 700 అడుగులు కాగా ప్రస్తుతం 695 అడుగులకు చేరుకుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పాలేరు, వైరా, కిన్నెరసాని, తాళి పేరు జలాశయాల్లో కి వరద నీరు వచ్చి చేరుతోంది. వైరా జలాశయం పూర్తిస్థాయికి మించి ప్రవహిస్తుంది, భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 22 అడుగులకు చేరుకుంది. సింగభూపాలెం చెరువు అలుగు పారుతుంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని జలాశయం నుంచి 2 గేట్లుఎత్తి 8,000 క్యూసెక్కుల నీటిని బయటికి పంపనున్నట్లు జెన్కో అధికారులు ప్రకటించారు. జలాశయం పూర్తిస్థాయి సామర్థ్యం 407 అడుగులు కాగా, ప్రస్తుత జలాశయం నీటిమట్టం 404.40 అడుగులకు చేరుకుంది. చర్ల మండలంలోని తాళిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టుకు 22,992 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో నీటిపారుదల శాఖ అధికారులు 7 గేట్లు ఎత్తి 24,905 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరుగుతున్నది. గురువారం సాయంత్రం 20 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు 26 అడుగులకు చేరుకొని ఇంకా పెరుగుతూనే ఉన్నది. గోదావరి ఎగువన ఉన్న పరివాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా గోదావరి నీటిమట్టం పెరుగుతున్నది. భద్రాచలం వద్ద నీటిమట్టం 26 అడుగులకు చేరుకోవడంతో 9,32,288 క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తున్నది.



## ప్రభుత్వ విప్ శ్రమ దానం

**జయభేరి, డోర్నకల్:**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ శ్రమదానం చేశారు. మున్సిపల్ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణం అపరిశుభ్రంగా ఉండటం తో కాంగ్రెస్ కార్యకర్తల తో కలిసి చెత్తను తొలగించారు. కాంగ్రెస్ కార్యకర్తలు తమ ఊర్లలో స్వచ్ఛందంగా తమ పరిసరాలను శుభ్రం చేసుకొనే కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు.

## విద్యుత్ అధికారిణి లంచగొండి

**జయభేరి, నల్లగొండ:**

విద్యుత్ శాఖలో అక్రమ వసూళ్లు కలకలం రేపాయి. సబ్ ఇంజనీర్ సృజన అక్రమ వసూళ్లకు పాల్పడుతుందంటూ కాంట్రాక్టర్ లు ఒక లేఖను విడుదల చేసారు. చేతివాటం చూపనిదే పనులు చేయడం లేదని లేఖలో కాంట్రాక్టర్ లు పేర్కొన్నారు. అనధికార పిర్యాదు పత్రాలను ఎస్ఈ కార్యాలయంలో అంటించారు. పేర్లు చెబితే.. అధికారులు తమకు పనులు ఇవ్వకుండా వేదిస్తారని లేఖలో వెల్లడించారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సబ్ ఇంజనీర్ సృజన పై చర్యలు తీసుకోవాలని భాదితులు డిమాండ్ చేసారు. సదు లేఖ విద్యుత్ శాఖలో వివాదాస్పదంగా మారింది.

## బీసీ హాస్టల్ లో ఎలుకల హల్ చల్

**జయభేరి, హుజూరాబాద్:**

హుజూరాబాద్ లో మహాత్మా జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ లో ఎలుకలు హల్ చల్ చేస్తున్నాయి. ఇద్దరు విద్యార్థులు రక్షిత్, యశ్వంత్ ను కొరికాయి. అనుమానం తో పది మంది విద్యార్థులను ప్రిన్సిపల్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. విద్యార్థులను ఎలుకలు కొరికిన విషయంపై అధికారులు విచారణ చేపట్టారు. మహాత్మా జ్యోతిరావు పూలే జాయింట్ సెక్రటరీ తిరుపతి, కరీంనగర్ రీజనల్ కోఆర్డినేటర్ అంజలి రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించారు. గత రెండు రోజుల్లో పదకొండు మంది విద్యార్థులను ఎలుకలు కోరికినట్టు నిర్ధారించారు. సిబ్బంది నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు.

## పోలవరానికి వరద పోటు

**జయభేరి, పోలవరం:**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పోలవరం ప్రాజె క్టులోకి పెద్దఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో పోలవరం నిండు కుండను తలపిస్తుంది. ప్రాజెక్టులో ప్రస్తుతం లక్షా 13 వేల 430 క్యూసెక్కుల వరద ప్రవహి స్తోంది. నీటి మట్టం పెరుగడంతో అధికారులు భారీగా నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టో భారీగా నీరు చేరడంతో అధికారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సైదాపురం మండలంలో యుద్ధ వాతావరణం

**జయభేరి, ఆత్మకూరు:**

సైదాపురం మండలంలో ఎస్సీ ఎస్టీ రైతులు కు పోలీసులు,రెవిన్యూ అధికారులకు మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. రెక్కల కష్టంతో అడవిలాంటి భూమిని చదును చేసుకుని 20 ఏళ్లు కష్టపడి నిమ్మచెట్లు నాటుకున్నారు. కరెంటు మోటారు లేకుంటే బిందెల తో నీరు పోసి పెంచుకున్న నిమ్మచెట్లు కాపుకు వచ్చాయి. పంట చేతికి వచ్చి తమ కష్టాలు తీరుతాయి అనుకున్న గిరిజనులకు అధికారులు అడ్డంపడ్డారు. పెద్ద ఎత్తున పోలీసు బలగాలతో సరిహద్దుల్లో శత్రువులతో యుద్ధాలు చేసే విధంగా బెటాలియన్, స్పెషల్ పార్టీ,లా అండ్ ఆర్డర్ పోలీసులతో ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ లోని పోలీస్ అధికారులు పెద్ద ఎత్తున గిరిజనులు పెంచుకున్న నిమ్మ చెట్లును తొలగించేందుకు వచ్చారు. దాంతో అక్కడ యుద్ధ వాతావరణం తలపించింది.




# ఈ గ్లోబ్‌ను ఊపే వైబ్ ఉందిలే

తేజ సజ్జా కథానాయకుడిగా సూపర్‌హీరో కథాంశంతో రూపొందిస్తున్న చిత్రం 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు. టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మాతలు. సెప్టెంబర్ 5న విడుదలకానుంది. శనివారం చిత్రబృందం మ్యూజికల్ ప్రమోషన్స్‌ను మొదలుపెట్టింది. 'వైబ్ ఉంది..' అనే తొలిపాటకు సంబంధించిన వీడియోను విడుదల చేశారు. 'వైబ్ ఉంది బేబీ, వైబ్ ఉందిలే. ఈ గ్లోబ్‌ని ఊపే వైబ్ ఉందిలే' అంటూ యూత్‌ఫుల్‌గా ఈ పాట సాగింది. గౌరహరి స్వరపరచిన ఈ పాటకు కృష్ణకాంత్ లిరిక్స్ అందించారు. నాయకానాయికలు తేజ సజ్జా, రితికా నాయక్ తమ డ్యాన్స్‌తో అదరగొట్టారు. విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. దుష్టశక్తుల నుంచి ఈ ప్రపంచాన్ని రక్షించే ఓ యోధుడి కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని చిత్రబృందం పేర్కొంది.

# వెంకన్న దయ చూపిస్తే..
## చాలా పెద్దోడ్నై పూడుస్తా సామీ..



'ఏడాది నుంచి 'కింగ్డమ్' గురించి ఆలోచిస్తుంటే ఒకటే అనిపిస్తాంది. మన తిరుపతి ఏడు కొండల వెంకన్న స్వామిగానీ..ఈ ఒక్కసారి నా పక్కనుండి నన్ను నడిపించినాడో.. చాలా పెద్దొన్నై పూడుస్తా సామీ.. టాప్‌ల పోయి కూసుంటా. డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి, మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్, నిర్మాత నాగవంశీ, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే అందరూ ప్రాణం పెట్టి పనిచేశారు. ఇక మిగిలింది వెంకన్నస్వామి దయ, మీ అందరి ఆశీస్సులు. ఆ రెండూ ఉంటే మనల్ని ఎవరూ ఆపేదేలే. ఇక నాలుగు రోజులే ఉంది. అందరం థియేటర్లలో కలుద్దాం' అంటూ అచ్చమైన రాయలసీమ యాసలో మాట్లాడి అందర్నీ ఆశ్చర్యానికి, ఆనందానికీ లోను చేశారు అగ్ర హీరో విజయ్ దేవరకొండ. ఆయన కథానాయకుడిగా రూపొందిన యాక్షన్ అడ్వెంచర్ 'కింగ్డమ్'. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, సితార ఎంటైర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ క్రియేషన్స్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం తిరుపతిలో నిర్వహించిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ మాట్లాడారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ 'రెండున్నరేళ్ల కష్టం ఇది. అయిదేళ్లు గౌతమ్ కష్టపడి రాసిన కథ ఇది. ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా అందరికీ నచ్చుతుందని నమ్మకంతో ఉన్నా. దేవరకొండ విజయ్‌లో ఆడియన్స్ చూడాలనుకుంటున్న అంశాలన్నీ ఇందులో ఉంటాయి' అని తెలిపారు.



# మ్యూజిషియన్ పాత్ర చేయాలనుంది!

అగ్ర కథానాయిక శృతిహాసన్‌కు ప్రస్తుతం చేతినిండా సినిమాలున్నాయి. అవన్నీ భారీ ప్రాజెక్ట్‌లే కావడం విశేషం. శృతిహాసన్ కీలక పాత్రను పోషిస్తున్న 'కూలీ' చిత్రం ఆగస్ట్ 14న విడుదలకానుంది. రజనీకాంత్ కథానాయకుడిగా నాగార్జున, అమీర్‌ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్ ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న ఈ చిత్రానికి లోకేష్ కనకరాజ్ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా శృతిహాసన్ తాజా ఇంటర్వ్యూలో 'కూలీ' విశేషాలను పంచుకుంది. రజనీకాంత్ వంటి లెజెండ్‌తో వర్క్ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేసింది. 'ఓ మ్యూజిక్ ఆల్బమ్ కోసం డైరెక్టర్ లోకేష్ కనకరాజ్‌ని కలిసినప్పుడు ఆయన ఈ కథ చెప్పారు. నా క్యారెక్టర్ చాలా సర్‌ప్రైజింగ్‌గా అనిపించింది' అని చెప్పింది. డ్రీమ్ రోల్స్ అంటూ ప్రత్యేకంగా ఏమీ లేవని, సంగీతం ఇష్టం కాబట్టి ఏదైనా సినిమాలో మ్యూజిషియన్ రోల్ ప్లే చేయాలనుందని శృతి హాసన్ పేర్కొంది. పదిహేనేళ్లుగా కెరీర్‌లో కొనసాగడం అదృష్టంగా భావిస్తున్నానని, భవిష్యత్తు గురించి ఎక్కువగా ఆలోచించకుండా పనిని ఆస్వాదించడమే తాను నమ్మే సిద్ధాంతమని శృతిహాసన్ చెప్పింది.



# పచ్చబొట్టును చెరిపేయని సమంత..

2010లో వచ్చిన ఏమాయ చేసావే సినిమాతో వెండితెరకు పరిచయమైంది సమంత. ఇందులో అక్కినేని అందగాడు నాగ చైతన్య హీరోగా నటించాడు. ఈ సినిమాతోనే సామ్ సక్సెస్ జర్నీ ప్రారంభమైంది. అలాగే ఈ సినిమాతోనే నాగ చైతన్యతో ప్రేమకు బలమైన పునాది పడింది. ఎన్నో సినిమాల్లో ప్రేమికులుగా నటించిన చై సామ్ నిజ జీవితంలోనూ లవర్స్ గా మారారు. పెద్దల అనుమతితో 2017లో పెళ్లిపీటలెక్కారు. అందుకే తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించి ఎంతో స్పెషల్ గా నిలిచిన ఈ సినిమాకు గుర్తుగా సామ్.. YMC (ఏ మాయ చేసావే) అనే పేరుతో ఒక టాటూను తన మెడపై వేయించుకుంది. ఈ పచ్చబొట్టు తనకెంతో స్పెషల్ అని పలు ఇంటర్వ్యూలు, సందర్భాల్లో చెప్పుకొచ్చింది సామ్. దీంతో పాటు చైతన్యతో ప్రేమకు గుర్తుగా కూడా మరో పచ్చబొట్టు వేయించుకుంది. కానీ నాగ చైతన్య సామ్ ల వైవాహిక జీవితానికి ఎవరి దిష్టి తగిలిందో కానీ 2021లో విడాకులు తీసుకుని విడిపోయారు. అందుకే చై పేరుతో ఉన్న ఒక టాటూను తొలగించుకుంది. ఇక ఇటీవలసామ్ కనిపించిన ఓ వీడియోలో YMC పచ్చబొట్టు కనిపించకపోవడంతో ఆ గుర్తును కూడా పూర్తిగా చెరిపేసుకుందని అంతా అనుకున్నారు. అయితే అదేమీ జరగలేదు. తాజాగా సామ్ పోస్ట్ చేసిన ఫొటోల్లో ఆ పేరు అలాగే పదిలంగా ఉంది. ఇందులో చీరకట్టులో ఎంతో అందంగా కనిపించింది సామ్. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరలవుతన్నాయి. నెటిజన్లను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. అందులోనూ వైఎంసీ పచ్చ బొట్టు కనిపించడంతో కొంత మంది చాలా సంతోషంగా ఫీల్ అవుతున్నారు.

# 'ఖైదీ 2' తర్వాత రజినీ సర్‌తో మరో సినిమా చేస్తాను



తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో అగ్ర నటులైన నాగార్జున, ఆమిర్ ఖాన్, సత్యరాజ్, ఉపేంద్ర, షౌబిన్ షబీర్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న లోకేష్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి స్పందించాడు.

'కూలీ' చిత్రాన్ని చూసిన తర్వాత రజనీకాంత్ సార్ తనతో కలిసి మరో సినిమా చేయాలని కోరారని లోకేష్ కనగరాజ్ తెలిపారు. అయితే, ఈ కొత్త ప్రాజెక్ట్ 'కూలీ 2' కాదని లోకేష్ స్పష్టం చేశారు. "కూలీ సినిమాకు సరైన ప్రారంభం మరియు ముగింపు ఉన్నాయి కాబట్టి, అది 'కూలీ 2' అయ్యే అవకాశం లేదు" అని ఆయన పేర్కొన్నారు. దీనిబట్టి, రజనీకాంత్, లోకేష్ కాంబినేషన్‌లో రాబోయే తదుపరి చిత్రం పూర్తిగా కొత్త కథాంశంతో ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఖైదీ 2 తర్వాత ఉంటుందని లోకేష్ వెల్లడించాడు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889**. **RNI No: TGTEL/25/A0314**. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com